/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
మంగళవారం
25-07-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 200
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, మంగళవారం, తిథి : సప్తమి మ.03.08 వరకు, నక్షత్రం: చిత్త, తె :12.03 వరకు, వర్జ్యం: ఉ.05.55-07.35 వరకు, దుర్ముహూర్తం: రా.11.15-12.00 వరకు, రాహుకాలం: మ.03.35-05.11 వరకు



## జ్ఞానవాపి మసీద్ కేసులో
# సర్వే ఆపండి

భారత పురావస్తు శాఖ సర్వేకు సుప్రీం ఆదేశం 2

## మణిపూర్ ఘటనపై చర్చకు
# మేము సిద్ధమే

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా



**న్యూఢిల్లీ, జూలై 24 :** మణిపూర్ భగభగలు పార్లమెంటులో అలజడి రేపాయి. వెంటనే చర్చ చేపట్టాలని విపక్షాలు సభలో ఉభయసభల్లో ఆందోళన చేపట్టాయి. పార్లమెంట్‌లో ఏం జరిగిదన్న అంశంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ట్వీట్ చేశారు. లోక్‌సభలో ఈవిషయంపై చర్చకు సిద్ధంగా ఉన్నామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించారు. ఈ సున్నితమైన అంశం గురించి దేశం మొత్తం తెలుసుకోవడం చాలా ముఖ్యం అని కూడా ఆయన అన్నారు. ఈ అంశంపై పార్లమెంట్‌లో చర్చించాలని ప్రతిపక్ష పార్టీల నేతలను ..మిగతా 2లో



## మరో రాకెట్ ప్రయోగానికి
# పిఎస్ఎల్‌వి సిద్ధం..

ఈ నెల 30న ప్రయోగించనున్న ఇస్రో 2

ఆరు ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టే అవకాశం

# అమరావతి మనందరిది



ఇక నుంచి సామాజిక అమరావతి

చరిత్రలోనే ప్రత్యేకంగా నిలిచిపోయే రోజు ఇది

పేదలకు అండగా మార్పు మొదలైంది..

సామాజిక అమరావతిగా మార్పునకు శ్రీకారం చుట్టాం

పేదలకు ఇల్లు రాకూడదనేదే వీరందరి కుట్ర

మన పేదల ప్రభుత్వానికి పెత్తందారుల కూటమికి యుద్ధం జరుగుతోంది

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు

కృష్ణాయపాలెంలో పైలాన్‌ను ఆవిష్కరించిన సీఎం జగన్

## పేదలకు ఇళ్ల పట్టాలు అందించిన సీఎం జగన్

"ఇవాళ రాష్ట్ర చరిత్రలోనే ప్రత్యేకంగా నిలిచిపోయే రోజు.. నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు.. పేదలందరికీ ఈరోజు మరిచిపోలేనిది.. పేదల శత్రువులపై పేదలు సాధించిన విజయం ఇది. ఇళ్లు కట్టిస్తానని గతంలో చంద్రబాబు మోసం చేశారు.. పేదవాడికి ఇల్లు రాకూడదని.. అడ్డుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశారు.. దీనికోసం సుప్రీం కోర్టు దాకా వెళ్లి మరీ ప్రయత్నించారు.. ఇలాంటి పరిస్థితి మరెక్కడా రాకూడదు.."

- సీఎం జగన్

**గుంటూరు, జూలై 24 (మనం న్యూస్):** చరిత్రలోనే ఈ రోజు ప్రత్యేకంగా నిలిచిపోయే రోజు.. ఇక నుంచి సామాజిక అమరావతి.. మన అందరిది అంటూ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. సీఆర్డీఏ పరిధిలోని కృష్ణాయపాలెం లేఅవుట్‌లో పైలాన్‌ను ఆవిష్కరించిన సీఎం జగన్, వన మెత్సవంలో భాగంగా మొక్కలు నాటారు.. ఆ తర్వాత పేదల ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ, మోడల్ హౌస్‌ను పరిశీలించారు.. ఇక, వెంకటపాలెంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ.. పేదలకు ఇల్లు నిర్మించి ఇస్తే రాజధాని అభివృద్ధి చెందదని కొందరు వాదించారు.. పేరుకు ఇది రాజధాని.. అలాంటిది పేదలు ఇక్కడ ఉండకూడదా అని ప్రశ్నించారు. అందుకే.. ఇప్పుడు పేదలకు అండగా మార్పు మొదలైంది. అమరావతిని సామాజిక అమరావతిగా మారుస్తున్నాం.. ఈ రోజు దానికి పునాది రాయి వేస్తున్నా.. ఇక నుంచి అమరావతి మన అందరిది అంటూ వ్యాఖ్యానించారు. నాలుగేళ్లుగా ఎంతో మంచి చేశామని తెలిపారు సీఎం జగన్.. గత ప్రభుత్వం చేయని మంచిని ..మిగతా 2లో

# జల దిగ్బంధంలో ఢిల్లీ!

యమునా నది మళ్లీ మహోగ్రరూపం

ప్రమాదకరస్థాయిని మించి ప్రవహిస్తోన్న యమునా

రైల్వే వంతెనపై రైళ్ల రాకపోకల నిలిపివేత

ఘజియాబాద్‌ను ముంచెత్తిన హిండన్ నది వరదనీరు

నీటిమట్టం పెరుగుతుండడం వల్ల.. లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలపై ప్రభావం పడుతోంది: ఢిల్లీ సర్కార్



**న్యూఢిల్లీ, జూలై 24 :** ఎగువనుంచి కురుస్తున్న భారీ వర్షాలతో ఢిల్లీలో యమునమ్మ మళ్లీ మహోగ్రరూపం దాల్చింది. పాత రైల్వే బ్రిడ్జి వద్ద యమునా నది .. 206.42 మీటర్ల ఎత్తులో ప్రమాదకరస్థాయిని మించి ప్రవహిస్తోంది. యమునా ఉద్ధతితో రైల్వే వంతెనపై రైళ్ల రాకపోకలను అధికారులు నిలిపివేశారు. ఢిల్లీ-షాహదారా మధ్య రాకపోకలు నిలిపేశామని, రైళ్లు న్యూఢిల్లీ మీదుగా మళ్లించామని వివరించారు. యమునా నది నీటిమట్టం పెరగుతుండడం వల్ల.. లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలపై ప్రభావం పడుతోందని ఢిల్లీసర్కార్ తెలిపింది. సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు యమునా నది నీటిమట్టం 206.54 మీటర్లకు పెరిగిందని కేంద్ర జల కమిషన్ వెల్లడించింది. సోమవారం సాయంత్రానికల్లా యమునా నది నీటి ఉధృతి తగ్గే అవాకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. జులై 25 వరకు హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో ఢిల్లీ వణికిపోతోంది. హత్నికుండ్ బ్యారేజీ నుంచి భారీగా వరద పోటెత్తితే దేశ రాజధాని మరోసారి జల దిగ్బంధంలో చిక్కుకోవడం ఖాయమని అధికారులు అంచనా వేస్తున్నారు. దీనికి తగ్గట్లుగా ఢిల్లీ నీటిపారుదల, ..మిగతా 2లో



## ట్విటర్ పిట్ట ఎగిరిపోయింది

ట్విటర్‌కు కొత్త లోగో..

పిట్ల స్థానంలో 'ఎక్స్'

పిట్లకు ఎలాన్ మస్క్ వీడ్కోలు పలికారు

**న్యూఢిల్లీ, జూలై 24 :** ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్ అనుకున్నంత పని చేసేశారు. ఫేమస్ ట్విట్టర్‌లోగో 'పిట్ట'ను మార్చేసి 'ఎక్స్' లోగోను తీసుకొచ్చారు. ఆదివారం ట్విట్టర్ లోగో మారుస్తామని ప్రకటించిన మస్క్.. కేవలం 24 గంటల్లోనే పిట్టను ఎగరేశారు. మొదటి నుంచి ట్విట్టర్‌కు బ్లూబర్డ్ ప్రధాన లోగోగా ఉంది. ఇది వరల్డ్ వైడ్‌గా ఫేమస్ అయ్యింది. కోట్లాది ఫాలోవర్స్‌ను సొంతం చేసుకుంది. కానీ నేడు దానికి ఎలాన్ మస్క్ వీడ్కోలు పలికారు. ట్విట్టర్‌ను సూపర్ యాప్‌గా మార్చే ..మిగతా 2లో



## జాబ్ రావాలంటే
# జగన్ పోవాలి

యూత్‌ను ఆకట్టుకునే యత్నం

లోకేశ్ పాదయాత్రలో ఇదే నినాదం

సీఎం జగన్ విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌తో లాభం లేకుండా పోయింది : నారా లోకేష్

**విజయవాడ, జూలై 24 (మనం న్యూస్):** విభజన సమయంలో అనేక నినాదాలు బాగా ప్రాచుర్యం పొందాయి. అలాగే యువతను ఆకట్టుకోవడానికి టిడిపి అనేక రకాలుగా ఎత్తులు వేస్తుంటుంది. గతంలో జాబు రావాలంటే బాబు రావాలన్న నినాదాన్ని బాగా ప్రాచుర్యంలోకి తెచ్చారు. అలాగే దానిని బాగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లి సక్సెస్ అయ్యారు. తాజాగా ఇప్పుడు మరో కొత్త నినాదాన్ని తెరపైకి తీసుకుని వచ్చి ముందుకు తీసుకుని పోవాలని టిడిపి చూస్తోంది. సీఎం జగన్ విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌తో లాభం లేకుండా పోయింది. దీంతో ఆందోళన వ్యక్తం అవుతోంది. దీనిని బాగా గమనించిన టిడిపి ఇప్పుడు రాష్ట్రంలో యువతకు జాబ్ కావాలంటే జగన్ పోవాలనే స్లోగన్ అందుకుంది. మెల్లగా దానిని ప్రజల్లోకి తీసుకుని పోయేలా చేస్తోంది. లోకేశ్ దీనిని తన పాదయాత్రల్లో బాగా ఉపయోగిస్తున్నారు. ద్యోగాల భర్తీపై యువజన, విద్యార్థి సంఘాలు చేస్తున్న ..మిగతా 2లో

## పోలవరం తొలిదశ పూర్తికి
# రూ.12,911 కోట్లు

ఆర్థిక శాఖ గ్రీన్ సిగ్నల్...

కేబినెట్ ఆమోదమే తరువాయి

రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు జల శక్తి మంత్రి జవాబు



**అమరావతి, జూలై 24 (మనం న్యూస్):** పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ తొలిదశలో మిగిలిన పనులు పూర్తి చేయడానికి అదనంగా 12,911 కోట్ల రూపాయలు విడుదల చేయడానికి ఆర్థిక మంత్రిత్వ శాఖలోని వ్యయ విభాగం ఆమోదం తెలిపినట్లు కేంద్ర జల శక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు వెల్లడించారు. రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబు చెబుతూ పోలవరం ప్రాజెక్ట్ తొలిదశ కింద చేపట్టిన నిర్మాణాల్లో మిగిలిన పనులు పూర్తి చేసి 41.15 మీటర్ల వరకు నీటిని నిలువ చేసేందుకు 10 వేల 911.15 కోట్ల ..మిగతా 2లో

## మంచిమాట

మంచి అయినా చెడు అయినా మన చేతుల్లోనే ఉంటుంది వాటిని సరిదిద్దుకునే సామర్థ్యం కూడా మనలో దాగి ఉంటుంది. తప్పును గ్రహించి సరిదిద్దుకున్న రోజే పతనానికి దూరంగా విజయానికి దగ్గరగా అడుగులు వేయగలుగుతాం.

శుభోదయం



## ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదు

దళిత బాలిక మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలి

మైనర్ బాలిక కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థికసాయం

హోం మంత్రి తానేటి వనిత ఆదేశం 2

## బలపడిన అల్పపీడనం



ఐదు రోజులు అత్యంత భారీ వర్షాలు..

తెలుగు రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండగా.. మరికొన్ని చోట్ల మోస్తరు వర్షాలు, చిరు జల్లులు పడుతున్నాయి

ఆ జిల్లాలకు ఐఎండీ వార్నింగ్ 2

## రామచంద్రపురంలో
# సీటు ఎవరికి?



2



## రాష్ట్రపతి దృష్టికి మన్యం సమస్యలు

జీఓ నెంబర్ 3 పునరుద్ధరణ, పిసా చట్టం పటిష్టంగా అమలు చెయ్యాలి

బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు

**అమరావతి, జూలై 24 (మనం న్యూస్):** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దృష్టికి మన్యం సమస్యలు తీసుకెళ్లినట్లు బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు మీడియాకు తెలిపారు, ఢిల్లీలోని రాష్ట్ర పతి భవన్‌లో ..మిగతా 2లో

## జ్ఞానవాపి మసీద్ కేసులో సర్వే ఆపండి

న్యూఢిల్లీ, జూలై 24 : జ్ఞానవాపి మసీదుపై సుప్రీంకోర్టు బ్రేక్ ఇచ్చింది. భారత పురావస్తు శాఖ సర్వేను ఆపాలంటూ స్టే విధించింది. ఈ నెల 26 వరకు సర్వే పనులు ఆపాలంటూ ఆదేశించింది. శాస్త్రీయ సర్వే చేపట్టాలన్న వారణాసి కోర్టు ఉత్తర్వులపై మసీదు నిర్వహణ కమిటీ ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించింది. వెంటనే దీనిపై విచారణ చేపట్టాలని పిటిషన్ దాఖలు చేసింది. ఈరోజు విచారణ జరిపిన చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం వెంటనే మసీదులో బుధవారం సాయంత్రం 5.00 గంటల వరకు సర్వే పనులు ఆపాలంటూ ఆదేశించింది. ఇదిలా ఉండగా సోమవారం ఉదయం ఈ పురావస్తు సర్వే జరగనుందని వారణాసి జిల్లా మెజిస్ట్రేట్ ఇంతకు ముందే చెప్పారు. ముందుగా పోలీసు బందం మసీదులోకి వెళ్లారు. ఆ తర్వాత 40 పురవాస్తు శాఖ అధికారులు లోపలికి వెళ్లారు. అయితే ఓ వైపు సర్వే జరుగుతుండగానే.. మరోవైపు మసీద నిర్వాహణ కమిటీ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేయడం ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ఈ సర్వేను తాత్కలికంగా ఆపాలంటూ ఏఎస్ఐను ఆదేశించింది.

## మణిపూర్ ఘటనపై చర్చకు మేము సిద్ధమే

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర హోంమంత్రి అభ్యర్థించారు. సోమవారం లోక్‌సభలో అమిత్ షా మాట్లాడుతూ.. 'ఈ అంశంపై పార్లమెంటులో చర్చించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ఈ అంశంపై చర్చించాలని ప్రతిపక్షాలను కోరుతున్నాను. ఈ సున్నితమైన అంశం గురించి దేశం తెలుసుకోవడం చాలా ముఖ్యం. అయితే ఈఅంశంపై పార్లమెంట్‌లో ప్రధాని ప్రకటన చేయాలని విపక్షాలు పట్టుబట్టాయి. అయితే ప్రతిపక్షాలు లేవనెత్తిన డిమాండ్‌ను అంగీకరించారు. చర్చను సజావుగా నడపాలని లోక్‌సభ స్పీకర్ స్వయంగా విపక్షాలను పదేపదే అభ్యర్థించారు. అయితే రాజకీయాలు మాత్రమే ఎజెండాగా ఉన్న వారికి జాతీయ విధానం గురించి అర్థం కాలేదన్నారు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్. టీవీల్లో, ట్విట్టర్‌లో చర్చకు పిలుపునిచ్చే ప్రతిపక్షం.. సభలో మాత్రం చర్చను అడ్డుకోవాలని నిర్ణయించుకున్నట్లుగా కనిపించాయి. పొలిటికల్ షో నడపడం తప్ప నిజానిజాలు తెలుసు కోవాలన్నదే ప్రతిపక్షాలకు అసలు లేదని విమర్శించారు. ఇదిలావుంటే, ప్రధాని మోదీ స్టేట్‌మెంట్ ఇచ్చాకే చర్చ జరగాలని విపక్షాలు పట్టుబట్టాయి. చర్చకు అమిత్ షా ఓకే చెప్పినా ఆయన ప్రసంగాన్ని విపక్షాలు అడ్డుకోవడంతో లోక్‌సభ మంగళవారానికి వాయిదా పడింది.

## మరో రాకెట్ ప్రయోగానికి పిఎస్ఎల్‌వి సిద్ధం..

శ్రీహరికోట, జూలై 24 : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరో వాణిజ్యపరమైన రాకెట్ ప్రయోగానికి సిద్ధమవుతోంది. పీఎస్ఎల్వీ సి-56 రాకెట్ ప్రయోగం కోసం శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్‌లో సన్నాహాలు జరుగుతున్నాయి. జూలై 30 ఉదయం 6.30 గంటలకు మొదటి లాంచ్ ప్యాడ్ నుంచి డీఎస్ ఎల్‌వీ-ఎస్ ఏఆర్ ఉపగ్రహాన్ని పీఎస్ఎల్వీ-సీ56 ప్రయోగించనున్నారు. ఈ ప్రయోగం ద్వారా సింగపూర్‌కు చెందిన డీఎస్-ఎస్ఏఆర్ శాటిలైట్‌తో పాటు మరో ఆరు ఉపగ్రహాలను నింగిలోకి పంపనున్నట్లు ఇస్రో తెలిపింది. సింగపూర్ ప్రభుత్వ ఏజెన్సీలకు ఉపగ్రహ ఛాయాచిత్రాల అవసరాల నిమిత్తం డీఎస్-ఎస్ఏఆర్‌ను ప్రయోగిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. డీఎస్-ఎస్ఏఆర్ తోపాటు టెక్నాలజీ డెమాన్ స్ట్రేషన్ మైక్రో శాటిలైట్ వెలాక్స్-ఏఎం, ఎక్స్‌పెరిమెంటల్ శాటిలైట్ ఆర్కేడ్, 3యూ నానోశాటిలైట్ స్కూబ్-2, ఐవోటీ కనెక్టివిటీ నానోశాటిలైట్ నూలయన్, గలాసియా-2, ఓఆర్బీ-12 స్ట్రైడర్ శాటిలైట్లను కూడా రోదసిలోకి పంపనుంది. గత ఏప్రిల్లో విజయవంతంగా ప్రయోగించిన పిఎస్ఎల్‌వి-సి55 మిషన్ లాగే.. పిఎస్‌ఎల్‌వి-సి56 దాని కోర్-అలోన్ మోడ్లో కాన్ఫిగర్ చేయబడిందని ఇస్రో తెలిపింది. పిఎస్ఎల్‌వియొక్క ఈ వేరియంట్ ..అదనపు నమ్మకం కోసం దాని మొదటి దశలో.. రాకెట్ స్ట్రాప్-ఆన్ మోటార్లను ఉపయోగించనుంది. ఇది మిషన్ అవసరాలకు తగినట్లుగా.. అనువైన లాంచ్ వెహికల్‌గా మారబోతోంది. డీఎస్టీఏ సింగపూర్ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తోంది. డీఎస్టీఏ, ఎస్టీ ఇంజినీరింగ్ భాగస్వామ్యంతో డీఎస్-ఎస్ఏఆర్ ఉపగ్రహాన్ని అభివృద్ధి చేశారు. ఇది అందుబాటులోకి వస్తే సింగపూర్ ప్రభుత్వంలోని వివిధ ఏజెన్సీల ఉపగ్రహ చిత్రాల అవసరాలకు తోడ్పడుతుంది. ఎస్టీ ఇంజినీరింగ్ తమ వాణిజ్య వినియోగదారుల కోసం మల్టీ మోడల్, హై రెస్పాన్సిబిలిటీ ఇమేజరీ, జియోస్పేషియల్ సేవల కోసం దీనిని ఉపయోగిస్తుందని ఇస్రో గత వారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది.

## జల దిగ్బంధంలో ఢిల్లీ!

(మొదటిపేజీ తరువాయి)

వరద నియంత్రణ విభాగం అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇటీవల దేశ రాజధాని ఢిల్లీని యమునా నది వరద ముంచెత్తింది. లోతట్టు ప్రాంతాలతో పాటు రాజ్‌ఘాట్ నుంచి ఢిల్లీ సచివాలయం వరకు ఉన్న ప్రాంతాలన్నీ జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. సీఎం అరవింద్ కేజ్రీవాల్, మంత్రుల కార్యాలయాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. రోడ్లు.. కాలువలను తలపించాయి. మోకాళ్ల లోతుకుపైగా వరదనీరు నిలిచిపోయింది. యమునా నదిలో నీటి ప్రవాహం గంటగంటకూ తీవ్రరూపం దాలుస్తుండటం వల్ల కేంద్రం జోక్యం చేసుకోవాలని ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ విజ్ఞప్తి చేశారు. హరియాణాలోని హత్నికుండ్ బ్యారేజ్ నుంచి తక్కువ మొత్తంలో నీటిని విడుదల చేసేలా ఆ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించాలని ఢిల్లీ సీఎం కేజ్రీవాల్.. కేంద్ర రెశాఖ మంత్రి అమిత్ షాను అభ్యర్థించారు. నది సమీపంలోని రోడ్లు వినియోగించొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రాణాలు కాపాడడం చాలా మఖ్యమని.. అందుకోసంప్రజలు సహకరించాలని సీఎం కోరారు. గడచిన నాలుగురోజులుగా కురుస్తున్న భారీవర్షాలతో హిండన్ నదీ నీటి మట్టం గణనీయంగా పెరిగింది. హిండన్ నదిలో నుంచి వరదనీరు ఘజియాబాద్‌లో కర్హేరా గ్రామాన్ని ముంచెత్తింది. వరదల్లో చిక్కుకున్న 50 మందిని అధికారులు రక్షించారు. యమునాకు ఉపనది అయిన హిండన్ నదిలో నీటి విడుదల పెరగడంతో వరదలు ముంచెత్తాయి. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్ఎఫ్) బందం, సాహిబాబాద్ పోలీసులు మోటర్‌బోట్‌లను ఉపయోగించి గ్రామంలోని నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కొంతమంది గ్రామస్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించగా, మరికొందరిని బంధువుల ఇళ్లకు తరలించినట్లు సాహిబాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) భాస్కర్ వర్మ తెలిపారు. గ్రామంలోని పాఠశాలలో సహాయక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. హిండన్ నీటి మట్టం పెరగడంతో యమునా మళ్లీ ప్రమాదకర స్థాయికి చేరుకుంది. హిండన్ నది అటవీప్రాంతానికి సమీపంలో ఉన్న కట్టమీదుగా వరద నీరు పారింది. దీంతో అడవులు, సమీపంలోని కాలనీలు నీట మునిగాయి. స్థానిక యంత్రాంగం సిటీ పార్కును కూడా మూసివేసింది. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షం తర్వాత హత్నికుండ్ బ్యారేజీ నుంచి నదిలోకి విడుదల చేయడంతో ఆదివారం ఢిల్లీలోని యమునా నీటి మట్టం మళ్లీ 205.33 మీటర్ల ప్రమాద స్థాయిని అధిగమించింది.

# అమరావతి మన అందరిది

(మొదటిపేజీ తరువాయి)

నాలుగేళ్లుగా చేసిచూపించామన్న ఆయన.. మంచి చేస్తున్న మన ప్రభుత్వానికి మీ ఆశీస్సులు ఉండాలని కోరారు.. అక్క చెల్లెమ్మల సాధికారతకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చాం..అన్ని సౌకర్యాలతో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తున్నాం.. అక్క చెల్లెమ్మలకు ఇస్తున్న ఇంటి విలువ రూ.7.5 లక్షల వరకు ఉంటుందన్నారు.. పేదలకు అండగా మార్పు మొదలైంది.. సామాజిక అమరావతిగా మార్పుకు శ్రీకారం చుట్టామని వెల్లడించారు. ఈ సంక్షేమ పథకాలు గత ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేకపోయింది అని నిలదీశారు సీఎం జగన్.. మంచి చేసే కార్యక్రమాన్ని అడ్డుతగలడమే వీరి లక్ష్యం అంటూ మండిపడ్డారు. నా అక్క చెల్లెమ్మలకు 30 లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చాం.. కోర్టు కేసులతో దీనినీ అడ్డుకునేందుకు ప్రయత్నించారని విరుచుకుపడ్డారు. పెత్తందారులపై పేదవాడు సాధించిన విజయం ఇది.. చరిత్ర ఉన్నంతవరకు ఇవాళ మరిచిపోలేని రోజుగా అభివర్ణించారు. ఇంతకుముందే ఇంటి పట్టాలు అందించి.. ఇప్పుడు ఇళ్ల నిర్మాణానికి పునాదు వేస్తున్నాం అని తెలిపారు సీఎం జగన్.. చరిత్ర ఉన్నంతవరకూ ఇవాళ మరిచిపోలేని రోజుగా పేర్కొన్న ఆయన.. మన పేదల ప్రభుత్వానికి పెత్తందారుల కూటమికి యుద్ధం జరుగుతోంది.. పేదవాడికి ఏ మంచి పని జరిగినా అడ్డుకోవడమే వీరి పని అని మండిపడ్డారు. పేదల పిల్లలు ఇంగ్లీష్ మీడియంలో చదవకూడదా పెత్తందారుల పిల్లలే ఇంగ్లీష్ మీడియంలో చదవాలా అంటూ నిలదీశారు. పేదల శత్రువులపై పేదలు సాధించిన విజయం ఇది.. నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, పేదలందరికీ ఈరోజు మరిచిపోలేని రోజుగా పేర్కొన్నారు. ఎన్నో అవరోధాలను అధిగమించి ఇళ్లు నిర్మిస్తున్నాం.. ఇళ్లు కట్టిస్తానంటూ గతంలో చంద్రబాబు మోసం చేశారని ఆరోపించారు. పేదవాడికి ఇల్లు రాకూడదని అడ్డుకునేందుకు యత్నించారు.. పేదలకు ఇల్లు రాకూడదనేదే వీరందరి కుట్ర అని.. దీని కోసం సుప్రీంకోర్టుకు వెళ్లి అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి మన రాష్ట్రంలోనే చూశాం.. మరెక్కడా ఉండదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు సీఎం వైఎస్ జగన్. ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా.. ఇళ్లు కట్టించి ఇవ్వకుండా అడ్డుతగిలిన ప్రబుద్ధులు ఉన్నారు. ఒక చంద్రబాబు, ఒక ఈనాడు, ఒక ఆంధ్రజ్యోతి, ఒక టీవీ 5, ఒక దత్తపుత్రుడు.. వీళ్లకు తోడు చంద్రబాబు పుట్టించిన ఊరు-పేరు లేని సంఘాలు. వీళ్లంతా పేదవాడికి ఇల్లు రాకూడదని ఎన్నో ప్రయత్నాలు చేశారు. ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి మన రాష్ట్రంలోనే చూశాం. ఇలాంటి దుర్మార్గమైన రాజకీయ పార్టీలను ఎక్కడా చూడలేదు అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కష్ణాయపాలెంలో ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి.. పట్టాలు అందించి.. మోడల్ హౌజ్‌లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారాయన. అనంతరం వెంకటపాలెంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. పేదలకు ఇల్లు నిర్మించి ఇస్తే రాజధాని అభివృద్ధి చెందదని కొందరు వాదించారు. పేరుకు ఇది రాజధాని.. అలాంటిది పేదలు ఇక్కడ ఉండకూడదా. అందుకే.. ఇప్పుడు పేదలకు అండగా మార్పు మొదలైంది. అమరావతిని సామాజిక అమరావతిగా ఇవాళ పునాది రాయి వేస్తున్నా. ఇక నుంచి అమరావతి మన అందరిది.ఎన్నో అవరోధాలను అధిగమించి ఇళ్లు నిర్మిస్తున్నాం. పేదల విజయంతో ఈ కార్యక్రమం జరుగుతోంది. మహిళా సాధికారకతకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నాం. అక్కచెల్లెమ్మల పేరిటే ఇళ్ల స్థలాలు ఇచ్చాం. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.2.70 లక్షలు ఖర్చు చేస్తున్నాం. 793 ఇళ్ల నిర్మాణం కోసం రూ.1,370 కోట్లు ఖర్చు చేస్తున్నాం. అన్ని సౌకర్యాలతో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తున్నాం. నాలుగేళ్లుగా ఎంతో మంచి చేశాం. గత ప్రభుత్వం చేయని మంచి చేశాం. మంచి చేస్తున్న మన ప్రభుత్వానికి మీ ఆశీస్సులు ఉండాలి అని ఆయన ప్రజలను కోరారు.సీఆర్‌డీఏ పరిధిలో పేదల ఇళ్లకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. కష్ణాయపాలెంలో పేదల ఇళ్ల నిర్మాణాలకు సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. రూ. 1,829. 57 కోట్ల వ్యయంతో.. 50 వేల మందికి పైగా పేదలకు స్థిర నివాసాలు ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం 1,402.58 ఎకరాల్లో.. 50, 793 మంది పేదలకు ఉచితంగా ఇళ్ల పంపిణీ జగనన్న ప్రభుత్వం చేయనుంది.



# జాబ్ రావాలంటే జగన్ పోవాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆందోళనలను తనకు అనుకూలంగా మార్చుకునేలా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామన్న ప్రచారన్ని చేపట్టారు. లక్షల సంఖ్యలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయ డానికి తమ ప్రభుత్వం ముందుకు పోతుందని హామీలు గుప్పిస్తున్నారు. దీంతో తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం కొనసాగించాలని నిర్ణయించింది. రైతులకు ధాన్యం బకాయిలు కూడా సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే జాబ్ రావాలంటే జగన్ పోవాలి అని నిర్ణయించారు. ఇక ఇదే స్లోగన్‌తో ముందుకు సాగే అవకాశాలు ఉన్నాయి. దీంతో కొంతమంది యువకుల అయినా తమతో కలసి వస్తారన్నది టిడిపి ఎత్తుగడ కావచ్చు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వ్యవహార శైలి కారణంగా యువతకు ఉద్యోగాలు దక్కలేదని టిడిపితో పాటు యువత కూడా ఆరోపి స్తున్నది. ఈ మేరకు ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. మొత్తంగా ఇప్పుడు యువతను ఆకట్టుకునే పనిలో టిడిపి పరుగులు పెడుతోంది. పాదయాత్రలో అన్ని వర్గాలను ఆకట్టుకునేలా లోకేశ్ వరాలు కురిపిస్తున్నారు. అన్నింటికీ తమ ప్రభుత్వం రాగానే ..అన్న హామీలు ఇస్తున్నారు. ఈ క్రమంలో లోకేష్‌ను చూసేందుకు యువత, మహిళలు ఉత్సాహంగా ఎదురు కదలి వస్తున్నారు. 'సైకో పోవాలి... సైకిల్ రావాలి' అంటూ నినాదాలు చేస్తూ, నారా లోకేష్ పాదయాత్రలో పాల్గొంటున్నారు. లోకేష్‌ను తమ సెల్‌ఫోన్‌తో ఫోటోలు తీసేందుకు పోటీపడుతున్నారు. అందుకే వెళ్లిన ప్రతిచోటా భారీ సంఖ్యలో మహిళలు,యువత హాజరై స్వాగతం పలుకుతున్నారు. బాణాసంచా కాలుస్తూ సంబరాలు చేసుకుంటు న్నారు. దారి వెంబడి మహిళలు లోకేష్‌ను ఆప్యాయంగా పలకరిస్తున్నారు మహిళలు యువతులు, చిన్నారులు లోకేష్‌తో సెల్ఫీలు దిగేందుకు పోటీపడుతున్నారు. తెలుగుదేశం పార్టీ అంటేనే అన్ని కులాల సమాహారం అని లోకేష్ అంటున్నారు. అన్ని కులాలు ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమౌతుందన్నారు.

గత 160 రోజులుగా పాదయాత్రలో అన్ని కులాల వారితో కలిసి నడిచాను. వారి సమస్యలు విని పరిష్కారాల మార్గాలకు హామీలు కూడా ఇస్తున్నారు. యువగళం పాదయాత్రలో చాలా మంది యువకులు తనను కలసి సంపూర్ణ మద్దతు ఇచ్చారని చెప్పారు. తాము ఈ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎండగట్టేలా ట్వీట్, వాట్సాప్ చేసినా కేసులు పెట్టడం వైసీపీ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమ న్నారు. వాస్తవాలు తెలుసుకునేందుకు పోరాడేందుకు యువగళం అనే కార్యక్రమాన్ని వేదికగా ఎంచుకున్నట్లు వివరించారు. 2014 రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రరాష్ట్రం చాలా వెనుకబాటుకు గురైందని, రాజధాని లేని రాష్ట్రంగా ఏర్పాటైందని అన్నారు. చంద్రబాబు పరిపాలనా సౌలభ్యం కోసం ఒకే రాజధాని ఉండాలని, అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి వికేంద్రీకరణ చేయాలనే తపన ఉండేదని అన్నారు. 2014లో రాజధాని ఎక్కడ పెట్టాలి అనే చర్చ శాసనసభలో జరిగిందని. ఆనాడు శాసనసభ సాక్షిగా ఈ జగన్ గుంటూరు, కృష్ణా జిల్లాల్లో ఎక్కడ పెట్టినా అభ్యంతరం లేదంటూనే కనీసం 30 వేలు ఎకరాల విస్తీర్ణంలో రాజధాని ఏర్పాటు కావాలని జగన్ కూడా మాట్లాడిన విషయాన్ని లోకేష్ గుర్తు చేస్తున్నారు. అదే వ్యక్తి అధికారాన్ని చేపట్టాక ఉత్తరాంధ్ర, రాయలసీమ, దక్షిణాంధ్ర మధ్య చిచ్చు పెట్టే కుట్రలో భాగమే మూడు ముక్కలాట అని ఆరోపిస్తున్నారు. అన్ని వర్గాల పేదలకు న్యాయం చేసేందుకు మళ్లీ టీడీపీ అధికారంలోకి వచ్చాక అన్ని కార్పొరేషన్‌లను బలోపేతం చేస్తామన్నారు. అభివృద్ధిలో భాగమైన తాగు, సాగు నీటి సమస్యలు పరిష్కారం తన బాధ్యతని యువనేత హామీ ఇచ్చారు.

# బలపడిన అల్పపీడనం

హైదరాబాద్/అమరావతి, జూలై 24 (మనం న్యూస్): ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండగా.. మరికొన్ని చోట్ల మోస్తరు వర్షాలు, చిరు జల్లులు పడుతున్నాయి.. అయితే, రానున్న ఐదు రోజులు తెలుగు రాష్ట్రాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ హెచ్చరించింది.. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణ జిల్లాలో కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని.. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిస్తూ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది భారత వాతావరణ శాఖ (ఐఎండీ).

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం బలపడుతోంది.. ఆవర్తనం బలపడి అల్పపీడనంగా మారి ఆ తర్వాత 24 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేస్తోంది.. ఈ సమయంలో తీరం వెంబడి గరిష్టంగా 65 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని హెచ్చరికలు జారీ చేసింది.. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని.. ఎలాంటి పరిస్థితుల్లోనూ మత్స్యకారులు వేటకు వెళ్లకూడదంటూ నిషేధం విధించింది.. మరోవైపు.. గత 24 గంటల్లో అత్యధికంగా అల్లూరి జిల్లా చింతూరులో 18 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైనట్టు వాతావరణ శాఖ ప్రకటించింది.

మరోవైపు తెలంగాణలో ఈ రోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరిజిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.. భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉండగా.. ఈదురు గాలులు గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది. ఇక, రేపు భారీ నుండి అతి భారీ వర్షాలతో పాటు అత్యంత భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. భారీ నుండి అతి భారీ వర్షాలు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, జనగాం, సిద్దిపేట అక్కడక్కడ కురిసే అవకాశం ఉండగా.. జగిత్యాల్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో కొన్ని చోట్ల మోసర్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో ఈదురు గాలులు వేగం గంటకు 40-50 కిలోమీటర్లుగా ఉండే అవకాశం ఉంది.

## ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదు

కృష్ణా, జూలై 24 (మనం న్యూస్): కృష్ణా జిల్లా పామర్రు మండలం నిబానుపూడిలో అత్యాచారానికి గురై, మృతి చెందిన మైనర్ బాలిక కుటుంబ సభ్యుల్ని రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత, మంత్రి జోగి రమేష్, ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, కలెక్టర్ రాజాబాబు పరామర్శించారు. బాధిత కుటుంబానికి మనో ధైర్యం చెప్పి, ప్రభుత్వం తరపున తక్షణ సహాయంగా రూ.10 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. మైనర్ బాలిక అత్యాచారం గురై మరణించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులు ఏ కుటుంబానికీ రాకూడదన్నారు. దుర్మార్గంగా అత్యాచారం చేసిన వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తె లేదని.. ప్రభుత్వం వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని మంత్రి తానేటి వనిత చెప్పారు. ఎమ్మెల్యే అనిల్ కుమార్ ద్వారా ఈ విషయం తెలుసుకున్న సీఎం జగన్.. తక్షణమే స్పందించారన్నారు. ఇలాంటి దారుణ ఘటనలు ఎక్కడా జరగకూడదని ఆకాంక్షించారు. దురదృష్టవశాత్తు జరిగితే.. జగన్ సర్కార్ వెంటనే స్పందిస్తుందని హామీ ఇచ్చారు. ఇలాంటి బాధాకర విషయాలపై కూడా రాజకీయం చేయడం దురదృష్టకరమని మండిపడ్డారు. అనంతరం మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ.. ఏ కుటుంబంలో ఇలాంటి దురదృష్టకర సంఘటన జరగకూడదని అన్నారు. నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. అలాగే.. బాధిత కుటుంబానికి స్థానిక వైసీపీ నాయకత్వం అన్నివేళలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే అనిల్ కుమార్ భరోసా ఇచ్చారు. కాగా.. తొమ్మిదో తరగతి చదువుతున్న ఆ మైనర్ బాలిక ఈనెల 20వ తేదీన స్కూల్‌కి వెళ్లింది. అయితే.. సాయంత్రం ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నాలుగు రోజుల తర్వాత ఓ కాల్వలో బాలిక మృతదేహం కనిపించింది. దీంతో కేసుని సీరియస్గా తీసుకున్న పోలీసులు.. వెంటనే రంగంలోకి దిగి, ముగ్గురు నిందితుల్ని అరెస్ట్ చేశారు. చిల్లిముంత లోకేష్, లంకా నరేంద్ర, రాజేష్లను అరెస్ట్ చేశారు. ఈ ముగ్గురు ఆ యువతిని ఒక లాడ్జికి తీసుకెళ్లి, అక్కడ అత్యాచారం చేసినట్టు పోలీసుల విచారణలో తేలింది. వీరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ కేసును పకడ్బందీగా పరిశీలన చేసి, నిందితులపై చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇచ్చారు.

## రాష్ట్రపతి దృష్టికి మన్యం సమస్యలు

(మొదటిపేజీ తరువాయి)

గిరిజన మోర్చా జాతీయ నాయకులతో కలిసి అయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మన్యంలో నెలకొన్న పలు సమస్యలతో పాటు, జిఓ నెంబర్ 3 పునరుద్ధరణ, పిసా చట్టం పటిష్టంగా అమలు చెయ్యాలని కోరామన్నారు, అలాగే పోలవరం ముంపు మండలాల అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టడం లేదన్నారు,అలాగే బోయ, బెంతు ఒరియాలను ఎస్టీ జాభితాలో చేర్చితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన ప్రజలు తీవ్రంగా నష్ట పోతారని ఆమెకు వివరించారు,గిరిజన ప్రాంత అభివద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను సైతం రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించటం తో గిరిజన ప్రాంతంలో మౌళిక సదుపాయల కల్పినలో జాప్యం కలుగుతుందని, అలాగే పంచాయతీల అభివద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 14,15 వ ఆర్థిక సంఘం నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించటం మూలాన గిరిజన గ్రామాల్లో సమస్యలు రాజ్య మేలుతున్నాయని ఆమెకు రాష్ట్ర ప్రభుత్వం పై పిర్యాదు చేశారు. గిరిజన ప్రాంతంలో పర్యటన చెయ్యాలని ఆమెను కోరామన్నారు,ఈ సమస్యలు విన్న రాష్ట్ర పతి ద్రౌపతి ముర్ము సానుకూలంగా స్పందించారని అన్నారు, పివీటీజి గ్రామాల్లో సమస్యలు తెలుసుకునేందుకు ఇప్పటికే పలు దపాలుగా కేంద్ర అధికార బందాలను అల్లూరి జిల్లా లోని పలు పివీటీజి గిరిజన గ్రామాలకు పంపించామని ఆమె తెలిపారన్నారు ,వీలైనంత మేరకు గిరిజన ప్రాంతంలో పర్యటన కొరకు ప్రయత్నం చేస్తామని ఆమె హామీ ఇచ్చారాని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ గిరిజన మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు కోసూరి సత్యనారాయణ రెడ్డి, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి వంతల రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్విట్టర్ పిట్ట ఎగిరిపోయింది

(మొదటిపేజీ తరువాయి)

దిశగా ఎలాన్ మస్క్ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అందులో భాగంగా దానిని ఎక్స్ కార్ప్ సంస్థలో విలీనం చేశారు. ఎవ్రీథింగ్ యాప్ రూపకల్పనలో ట్విట్టర్‌ను సమిధగా చేయడానికి నిర్ణయించుకున్నారు. సోమవారం ట్విట్టర్ లోగో మారిపోయింది. ఇది జరిగిన వెంటనే ప్రపంచ వ్యాప్తంగా ఎక్స్ లోగో ట్రెండ్ కావడం మొదలైంది. ట్విటర్ బాస్ ఎలాన్ మస్క్ సోమవారం కంపెనీ హెడ్ క్వార్టర్స్‌లో కొత్త లోగో ఎక్స్‌ను ప్రదర్శించారు. అలాగే కంపెనీ సీఈఓ లిండా కూడా కొత్త లోగోను తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు. ట్విటర్ వెబ్‌సైట్‌ను కూడా ఎక్స్.కామ్‌తో అనుసంధానం చేశారు. ఎలన్ మస్క్ యాజమాన్యంలోని విస్తృత రీ బ్రాండింగ్ ప్రయత్నంలో ఈ మార్పు భాగమని మీడియాకి వివరించారు.

## రామచంద్రపురంలో సీటు ఎవరికి?

- మిథున్ రెడ్డితో ఎమ్మెల్సీ తోట భేటీ

రామచంద్రపురం, జూలై 24 (మనం న్యూస్): రామచంద్రపురంలో సీటు ఎవరికి ఇవ్వాలో హైకమాండ్ నిర్ణయిస్తుందని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తెలిపారు. సీఎం క్యాంపు కార్యాలయంలో మిథున్ రెడ్డితో భేటీ అయిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. వైసీపీలో ఎవరికెన్ని అభిప్రాయాలైనా ఉండొచ్చని, కానీ సీటు విషయంలో అంతిమ నిర్ణయం అధిష్టానందేనని తేల్చి చెప్పారు. వేణు వ్యవహారశైలితో కేడర్ ఇబ్బంది పడుతోందని ధ్వజమెత్తారు. అదే విషయం తాను హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లానని, త్వరలో సీఎం జగన్ని కలిసి పార్టీలో పరిస్థితులను వివరిస్తానని అన్నారు. తాను, బోస్ ఆరుసార్లు ఎన్నికల్లో తలపడ్డామని గుర్తు చేశారు. రామచంద్రపురం నియోజకవర్గం నుంచి ఎవరు పోటీ చేయాలో చెప్పాల్సింది వ్యక్తులు కాదు, హైకమాండ్ అని చెప్పారు. కేడర్ ఇబ్బందులు పడుతుంటే.. తాను గానీ, బోస్ గానీ చూస్తూ ఉరుకోలేమని పేర్కొన్నారు. రామచంద్రపురంలో జనసేన, టీడీపీలకు ఎలాంటి బలం లేదని.. వచ్చే ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో ఎగిరేది వైసీపీ జెండానేనని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు మిథున్ రెడ్డితో జరిగిన సమావేశంలో భాగంగా.. తోట త్రిమూర్తులు ఆయన దృష్టికి కొన్ని కీలక విషయాలు తీసుకెళ్లారు. రామచంద్రపురంలో రాజకీయ పరిస్థితులు ఏమాత్రం బాగోలేవని చెప్పారు. ఇంతకుముందు తాను, పిల్లి సుభాష్ రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్నామని.. అయితే ఇప్పుడున్న పరిస్థితులు అప్పుడు లేవని వివరించారు. వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం, తన దగ్గరికి రాలేదంటే ఇబ్బందిపెట్టడం.. వంటివి మంత్రి వేణు చేస్తున్నారని త్రిమూర్తులు ఫిర్యాదు చేశారు. రామచంద్రపురంలో ప్రతి విషయమూ పొలిటికల్ మైలేజ్ కోసమే జరుగుతోందని వివరించారు. రాజకీయాలు వేరు, వ్యక్తిగత అభిమానం వేరని చెప్పిన ఆయన.. వ్యక్తిగత ప్రయోజనాలు కోసం పార్టీ డ్యామేజ్ అవుతుందని సూచించారు. త్రిమూర్తులు చెప్పిన విషయాలన్నింటికీ అనుకూలంగా స్పందించిన మిథున్ రెడ్డి.. ఈ విషయాలన్నింటినీ సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్తామని, త్వరలోనే ఆయనతో సమావేశం ఉంటుందని చెప్పారు.

## పోలవరం తొలిదశ పూర్తికి రూ.12,911 కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

రూపాయలు, వరదల కారణంగా దెబ్బతిన్న నిర్మాణాల మరమ్మతుల కోసం మరో 2 వేల కోట్ల రూపాయలు విడుదల చేయడానికి తమకు అభ్యంతరం లేదని ఆర్థిక మంత్రిత్వ శాఖలోని వ్యయ విభాగం గత జూన్ 5న తెలిపిందని పేర్కొన్నారు. పోలవరం నిధులకు సంబంధించి గతంలో తీసుకున్న నిర్ణయాన్ని సవరిస్తూ కేంద్ర మంత్రివర్గం తాజా ప్రతిపాదనలను ఆమోదించాల్సి ఉందని మంత్రి వివరించారు. పోలవరం తొలిదశ నిర్మాణంలో మిగిలిన పనులు పూర్తి చేయడానికి సవరించిన అంచనాల ప్రకారం 17,144 కోట్ల రూపాయలు అవసరం ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత జూన్ 5న తమకు ప్రతిపాదనలు సమర్పించిందని మంత్రి తెలిపారు. వీటిని త్వరితగతిన పరిశీలించి ప్రభుత్వ ఆమోదం పొందేందుకు తగిన చర్యలు తీసుకున్నట్లు ఆయన చెప్పారు. అయితే ఈ ప్రక్రియ నిర్దిష్ట కాలపరిమితిలోగా పూర్తి చేయాలని కోరడం సబబు కాదని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ సవరించిన అంచనా వ్యయంకు సంబంధించి మార్చి 15, 2022న రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనల ప్రాతిపదికన తక్షణం 10 వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి జూలై 15, 2022న రాసిన లేఖను కూడా ఆర్థిక శాఖ వ్యయ విభాగం పరిగణలోకి తీసుకున్న పిమ్మటే మొత్తం 12,911 కోట్ల రూపాయల నిధుల విడుదలకు ఆమోదం తెలిపిందని మంత్రి పేర్కొన్నారు.

# వేల ఎకరాల వక్ఫ్ భూములు కబ్జా

• గాజుల ఖాదర్ బాష

కుప్పం, జూలై 24, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటి సంబంధించి తెలుగుదేశం పార్టీ కార్యలయంలో మైనార్టీల ద్రోహి జగన్మోహన్ రెడ్డి గారు జగన్మోహన్ రెడ్డి గారి పేటీఎం బ్యాచ్ మరియు వైసీపీ నాయకులు తప్పుడు ప్రకటనలు మానుకోవాలని కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ బాష పేర్కొన్నారు. సోమవారం నాడు కుప్పం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకుల వేధింపులకు తాళ లేక నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. అని అన్నారు2019 జూన్ నుండి 2021 ఆగస్టు వరకు దాదాపు రూ. 1,483.62 కోట్ల మైనారిటీ నిధులను దారి మళ్లించారు. వేల ఎకరాల వక్ఫ్ భూములను కబ్జా చేశారు. మైనార్టీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారు. ముస్లింల విద్యార్థులకు విదేశీ విద్య పథకాన్ని రద్దు చేశారు. జగన్ రెడ్డి పాలనలో ఒక్క ముస్లీం కుటుంబానికైనా న్యాయం జరిగిందా? అని వైసిపి నాయకులకు ప్రశ్నించారు ? ఎందుకు జగన్ రెడ్డికి ముస్లీంలంటే అంత కక్ష. ఆయన దృష్టిలో ముస్లీంలు కేవలం ఓటు బ్యాంకేనా? ఉప ముఖ్య మంత్రి అంజద్ భాషా అలంకార ప్రాయంగా, ఉత్సవ విగ్రహంలా మారిపోయారు. ముస్లీంలకు అన్యాయం చేస్తున్న జగన్ రెడ్డిపై తిరగబడాల్సిన తరుణం ఆసన్నమైంది. ముస్లీం, మైనార్టీలందరూ ప్రభుత్వం సమైఖ్యంగా పోరాడి మన హక్కులను మనం కాపాడుకోవాలి అన్నారు ఉన్నత విద్య, విదేశీ విద్య మైనారిటీ విద్యార్థులకు అందని ద్రాక్ష చేశారు అన్నారు. ఎన్నో ఏళ్లుగా ముస్లిం యువతకు పెళ్లికానుకగా ఇచ్చే దుల్హన్ పథకానికి చరమగీతం పాడారు. మరొక పక్క చంద్రబాబు గారి ప్రభుత్వం పండుగల వేళ మైనారిటీ పేదలకు ఇచ్చిన రంజాన్ తోఫా పథకాన్నీ మాయం చేశారు. టీడీపీ ముస్లింలను మోసం చేశారంటూ... తాను వస్తే మైనారిటీలకు అది చేస్తాం, ఇది చేస్తాం అంటూ ఓటు బ్యాంకుగా జగన్ వాడుకు న్నారు.ముస్లింలలో ఎక్కువ మంది పేదరికంలో మగ్గుతున్నారు. ప్రభు త్వం అందించే స్వయం ఉపాధి సహాయం ముస్లీంలకు ఎంతగానే ఉపయోగపడుతుందని నాడు చంద్రబాబు ప్రభుత్వం స్వయం ఉపాధి పథకాలు అమల్లోకి తెచ్చింది అన్నారు. బ్యాంకు లింకేజీ ద్వారా ఒక్కో యూనిట్కు రూ.3 లక్షలు రుణమిప్పించి, అందులో సబ్సిడీగా ప్రభు త్వం రూ.లక్ష ఇచ్చింది. అంతకు ముందు వయోపరిమితి 21-45 ఏళ్లు ఉండగా, దానిని 21-55 ఏళ్లకు పెంచారు. దీంతో ఏటా 10 వేల మంది ముస్లిం యువతకు చంద్రబాబు



ప్రభుత్వంలో ఫైనాన్స్ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునే అవకాశం లభించింది. కాని జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత వాటన్నింటిని రద్దు చేశారు. గతంలో ఆమోదం పొందిన వాటిని సైతం నిర్దాక్షణంగా నిలిపివేశారు. 29 నెలల పాలనలో ఒక్క రూపాయి కూడా అందించలేదు.దుకాన్, మకాన్ పథకాల కింద గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఏటా వెయ్యి మంది ముస్లిం యువతకు నివాసం, దుకాణం రెండూ నిర్మించుకునేందుకు ఆర్థిక సాయం అందించింది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటన్నింటినీ అర్ధాంతరంగా నిలిపేశారు. చంద్రబాబు ప్రభుత్వం ముస్లిం వర్గాలకు వధువులకు రూ.50 వేల ఆర్థిక సాయం చేయడం ద్వారా పేద ముస్లిం కుటుంబాలు ఎంతో ఊరట చెందాయి. కాని నేడు జగన్ ప్రభుత్వం పెళ్లికానుక పథకాలకూ స్వస్తి పలికింది. కులాంతర వివాహాలు చేసుకుంటున్న వర్గాలకు ఇస్తున్న పారితోషికం కూడా నిలిపివేసింది.టీడీపీ ప్రభుత్వం ముస్లింలకు రంజాన్ తోఫా అందించింది. పేద, ధనిక తేడాల్లేకుండా అందరూ పండుగ చేసుకోవాలంటూ కార్డుదారులకు సరుకులను ఉచితంగా పంపిణీ చేసింది. దాదాపు 10 లక్షల కుటుంబాలు రంజాన్తోఫాను అందుకున్నా యి. జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తోఫాను సఫా చేసింది అన్నారు సాధారణంగా ముస్లింలు వ్యాపారం చేసేందుకు వడ్డీకి రుణం తీసుకోడానికి ఇష్టపడరు. ఇస్లామిక్ బ్యాంక్ అంటే వడ్డీ లేకుండా రుణాలివ్వడం. ఆ బ్యాంకును ఏర్పాటు చేస్తామని హామీనిచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఊసే లేదు. టీడీపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 316 దర్గాలు, 1,365 మసీదులు, 43 ఖబరస్థాన్లు, 1548 అషూర్ఖానాలు, 66 ఈద్గాలు, 164 ముస్లిం ప్రార్ధనా మందిరాలు (మొత్తం సుమారు 3,500)లకు మరమ్మతులు, ఇతర భవనాల నిర్మాణాలకు నిధులు ఖర్చు చేసింది. ఒక్కో జిల్లాకు రూ.2.50 కోట్లు మసీదుల మరమ్మతుల కోసం మంజూరు చేశారు. అయితే జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత షాదీఖానాలకు రూ.10 కోట్లు కేటాయించి చేతులు దులుపుకొంది. మిగతా నిర్మాణాలు ఎలా పూర్తి చేయాలో అధికారులకు అర్థం కావడం లేదు. ఉన్నతవిద్యకూ అందని భరోసా..గత ప్రభుత్వంలో మైనారిటీ విద్యార్థుల ఉన్నతవిద్యకు ఒక భరోసా ఉండేది. యూపీఎస్సీ, ఏపీపీఎస్సీ, డీఎస్సీ శిక్షణ పొందేందుకు ప్రభుత్వమే ఆర్థిక సాయం అందించేది. దేశంలో ఉన్నతమైన కోచింగ్ సెంటర్ల శిక్షణ, వసతి కోసం ఫీజులను చెల్లించేది. ఆ సాయంతో శిక్షణ తీసుకున్న ముస్లిం, క్రైస్తవ యువకులు ఎందరో ప్రభుత్వ ఉద్యోగాల్లో రాణిస్తున్నారు. విదేశాల్లోని ప్రముఖ యూనివర్సిటీల్లో చదవాలనుకున్న మైనారిటీ యువతకు చంద్రబాబు ప్రభుత్వం పెద్దపీట వేసింది. ఒక్కో విద్యార్థికి రూ.10 లక్షల ఆర్థికసాయం అందించి విదేశాల్లో చదువుకునే అవకాశం కల్పించింది. వైసీపీ ప్రభుత్వం విదేశీ, ఉన్నతవిద్య కార్యక్రమాలను రద్దు చేయడంతో మైనారిటీలపై ఆర్థిక భారం పడింది. నవరత్నాల పథకాలతో ఉన్నత విద్యకు భరోసా అందడం లేదని ముస్లిం, క్రైస్తవ యువ త ఆవేదన వ్యక్తం చేస్తోంది. దీంతో పాటు బెస్ట్ అవైలబుల్ స్కూళ్లను రద్దు చేయడంతో ముస్లిం, క్రైస్తవ విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు దూరమయ్యారు. రెండున్నరేళ్లుగా మైనార్టీ వర్గాలకు రక్షణ లేకుండా పోయింది. ఎటు చూసిన దాడులు, అఘాయిత్యాలు, అకృత్యాలు జరుగుతున్నాయి. జంతువుల్లా మానవ మృగాలు మైనార్టీలపై పడి దోచుకుంటుంటే జగన్ రెడ్డి నీరో చక్రవర్తిలా ప్రవర్తిస్తున్నారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో మైనార్టీలపై దాడులు, దౌర్జన్యాలు జరగని రోజే లేదు, వారి ఆర్తనాధాలు వినిపించని చోటు లేదు.మైనార్టీలపై వైసీపీ నేతల నుంచి కార్యకర్తలు వరకు దాడులు, దౌర్జన్యాలు చేస్తుంటే...పోలీసులు, అధికారులు బెదిరింపులకు గురి చేస్తూ మానసికంగా వేధించి హింసిస్తున్నారు.వైసీపీ నేతలు మైనార్టీల స్థలాలు, పొలాలు కబ్జాలు చేస్తున్నారు, అడ్డొచ్చిన వారి ప్రాణాలు సైతం తీసేందుకు వెనకాడటం లేదు.జగన్ రెడ్డి ఇకనైనా బడుగు, బలహీనవర్గాల పట్ల తన తీరు మార్చుకుని వారి రక్షణ, ఆస్తుల సంరక్షణకు చర్యలు చేపట్టాలి. ఈ సమా వేశము లో నియోజకవర్గ మై నారిటీ అధ్యక్షుడు జాకీర్. రామకుప్పం క్లస్టర్ ఇంఛార్జి రఫీ క్ పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న సురేష్ కండేవాలా



శ్రీకాళహస్తి, జూలై 24, మనం న్యూస్ : శ్రీకాళహస్తి పైపుల పరిశ్రమ చీఫ్ ఆపరేటింగ్ అధికారి సురేష్ కండేవాల సోమవారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు.వారికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం పాలకమండలి చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆయన స్వామి అమ్మ వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. దర్శనానంతరం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి స్వర్ణముఖి నది ప్రక్షాళనలో భాగంగా నదిలో కలుస్తున్న మురుగునీరు మళ్లిపుకు కాస్టింగ్ పైపులు దేవస్థానానికి కావాల్సి ఉందని, ఈ పైపులను పరిశ్రమ సిజిఎఫ్ పండ్ నుంచి ఇవ్వాలని కోరారు. సిజిఎఫ్ ఫండ్ నుంచి వీలుకాకపోతే తయారీ రేటుకే పైపులను దేవస్థానానికి అందించాలని ట్రస్ట్ బోర్డు చైర్మన్ కోరారు. ప్రస్తుతం పరిశ్రమ లో సిజిఎఫ్ ఫండ్ లేదని తయారీ రేటుకే పైపులు సరఫరా చేసేందుకు పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే శ్రీకాళహస్తి పరిశ్రమలో స్థానికేతకరులు ఎక్కువగా పనిచేస్తున్నారని పరిశ్రమ మరింత విస్తరించి అధికంగా స్థానికులకు అవకాశం కల్పించాలని చైర్మన్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో దేవస్థానం అధికారులు చైర్మన్ సిసి సుదర్శన్ రెడ్డి, మరియు దేవస్థాన సిబ్బంది అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దర్జాగా ప్రభుత్వ భూములు కబ్జా

• బోధ గుట్టపల్లి మాదిగలకు ఇళ్ళ స్థలాలు, స్మశానాలకు స్థలాన్ని ఇప్పించండి
• లక్షలు విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణ అవుతున్న పట్టించుకోని కుప్పం రెవిన్యూ అధికారులు
• కుప్పం డిప్యూటీ తహశీల్దార్కు రాతపూర్వ ఫిర్యాదు చేసిన గ్రామస్తులు ,ఎమ్మార్పీఎస్ నాయకులు



కుప్పం, జూలై 24, మనం న్యూస్ : కుప్పం మండలం నడుమూరు గ్రామపంచాయతీ బోధగుట్టపల్లి గ్రామానికి చెందిన చాలామంది నిరుపేద మాదిగలు ఇళ్ల స్థలాలు లేక చనిపోతే రుద్ర భూమి లేక అవస్థలు పడుతూ ఉంటే కొంతమంది మల్లానూరు అధికార పార్టీ వారు తమకు మద్దతుగా ఉన్నారని పట్టపగలు దర్జాగా జెసిబి యంత్రాలతో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని కుప్పం డిప్యూటీ తాసిల్దార్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.. అందుకు స్పందించిన డిప్యూటీ తాసిల్దార్ రెండు రోజుల్లో సర్వే చేసి ప్రభుత్వ భూమిని కాపాడుతామని హామీ ఇచ్చారు అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూబోధ గుట్టపల్లి రెవెన్యూ చెందిన సర్వే నంబర్ 9/3 ప్రభుత్వ భూమి విస్తీర్ణం సుమారు 7 ఎకరాల భూమిని కోట్లు విలువ చేసే భూమిని అధికార పార్టీ మల్లానూరుకు చెందిన వ్యక్తి అండదండలతో పట్టపగలు తను చదువు చేస్తున్న పట్టించుకోకుండా కళ్ళుండి చూడలేని రెవిన్యూ అధికారుల తీర్పు నిరసనగా రెండు రోజుల తర్వాత తాసిల్దార్ కార్యాలయం ముందు శాంతియుతంగా నిరసన పూనుకుంటామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఎంఎస్పి అన్నమయ్య జిల్లా ఇంచార్జ్. దేవరాజ్ మాదిగ కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజ్ కుమార్ మాదిగఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ ప్రకాష్ మాదిగ ఎంఎస్పి పార్టీ శాంతిపురం అధ్యక్షులు రవీంద్ర మాదిగ. త్రివిక్రమ్ బోదగుట్టపల్లి గ్రామస్తులు పవన్ రాజేష్ సతీష్ అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేశస్థాయికి మిత్ర ఫౌండేషన్ను తీసుకెళ్తాం




తిరుపతి, జూలై 24, మనం న్యూస్: సమాజ శ్రేయస్సే లక్ష్యంగామిత్ర ఫౌండేషన్ ను స్థాపించామని .. భవిష్యత్తులో జాతీయ స్థాయికి మిత్ర ఫౌండేషన్ను తీసుకెళ్తామని, మిత్ర ఫౌండేషన్ స్థాపకులు చినతంబు భావన వెల్లడించారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో మీడియా ముందు మిత్ర కార్యవర్గ సభ్యులు మల్లిక , సింధూరి , బాలాజీ , గోపికృష్ణ , ప్రసాద్ , మోహన్ దామోదర్ తదితరులతో కలిసి మిస్ ఇండియా ఐకాన్ దివా విజేతగా (గత మార్చి నెలలో నిలిచిన) మిస్ ఇండియా అవార్డు గ్రహీత భావన మాట్లాడుతూ... సెప్టెంబర్ 12న సాంప్రదాయ దుస్తుల ఫ్యాషన్ షోను స్థానిక శిల్పారామం నందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇలా ఎన్నో కార్యక్రమాల ద్వారా ప్రోగ్రాములకు విచ్చేసిన ఆడియన్స్ కు గ్రీన్ అండ్ క్లీన్పై అవగాహన కల్పించి... ప్లాస్టిక్ , వాటర్ పొల్యూషన్, గాలి, మట్టి కాలుష్యం, మొక్కల యొక్క ప్రాధాన్యత అలాగే అడివికి నిప్పు పెడితే కలిగే నష్టాలు, విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయితే సూసైడ్ జవాబు కాదని తెల్పడం, ఇలా కళాశాలలకు వెళ్లి విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను ఒక కార్యాచరణ ప్రకారం నిర్వహించడం... పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలో ఉద్యమ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా తమ ఫౌండేషన్ను తీసుకెళ్లే లక్ష్యంగా ముందు కెళతామన్నారు. ప్రజా ప్రతినిధులు , అధికారులు , ప్రజా సంఘాలు , కవులు, కళాకారులు, మీడియా వారి సహకారంతో తమ ఫౌండేషన్ సమాజ శ్రేయస్సు కోసం ముందుకు తీసుకెళ్తున్నట్టు తెలియజేశారు.

## తాగి వాహనాలు నడిపినందుకు 2 వేలు అపరాధం, రెండు రోజులు జైలు శిక్ష



కుప్పం, జూలై 24, మనం న్యూస్ : కుప్పం మండలం సంబంధించి మద్యం తాగి వాహనం నడిపిన 9 మంది వాహనదారులను సోమవారం కుప్పం ఇన్స్పెక్టర్ శ్రీధర్ కుప్పం కోర్టు వారి ముందు హాజరపరచగా వారికి కోర్టు వారు 2వేలు రూపాయలు జరిమాన మరియు 2 రోజులు జైలు శిక్ష విధించినారని అర్బన్ సిఐ శ్రీధర్ తెలిపారు.

## భరత్ రెడ్డికి దక్కిన అంతర్జాతీయ పురస్కారం




తొట్టంబేడు, జూలై 24, మనం న్యూస్: అందరి సుపరిచితులు సమాజ సేవకులు అభిమా న యువ నాయకులు కలవగుంట భరత్ రెడ్డికి మరో అరుదైన అంత ర్జాతీయ పురస్కారం దక్కింది. నిత్యం ప్రజల్లో ఉంటూ నిరుపే దలకు, వృద్ధులకు, యువకులకు ఆయన చేస్తున్న సేవలకు ఇప్పటికే ఆయన ఎన్నో జాతీయ పురస్కారాలు అందుకోగా మన దేశం జాతి పితగా పిలుచుకునే మహాత్మా గాంధీ పేరిట వాక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ పూణే సంస్థ భరత్ రెడ్డి సేవలను గుర్తించి అంతర్జాతీయ పురస్కారం అందజేయడం అభినందనీయం అని ఆయన అభిమానులు కొనియాడారు. ఆయన సేవలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతూ వరుస పురస్కారాలు అందుకోవడం పట్ల శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని భరత్ రెడ్డి అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన సేవలో మరింత మందికి చేరువ కావాలని.. పలువురికి ఆదర్శం కావాలని ఆయన సేవా భావ మనస్తత్వానికి మరింత గుర్తింపు దక్కాలని ఆయన అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

## జై భీమ్ ప్రజా సంరక్షణ సమితి ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు విద్య సామాగ్రి పంపిణీ



శ్రీకాళహస్తి, జూలై 24, మనం న్యూస్: పట్టణంలోని కుమార స్వామి తిప్ప మునిసిపల్ అప్పర్ ప్రైమరి స్కూల్ లో సోమవారం జై భీమ్ ప్రజాసంరక్షణ సమితి అధ్యక్షులు షేక్.కరీముల్లా ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు పలక, పెన్,పెన్సిల్, లబ్బార్, షర్పణర్, కాపీరైటింగ్ బుక్, క్రేయాన్స్ లను పిల్లలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్.తేజశ్రీ,న్యాయవాది సి.సుజాత విచ్చేసి పిల్లలకు విధ్యా సామాగ్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగ చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని , మీకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మీరు మంచి పేరు తేవాలని వారు కోరారు.అనంతరం జైభీమ్ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులను గౌరవించడం బాల్యం నుంచే నేర్చుకోవలన్నారు. సమాజంలో ప్రజాల పట్ల సత్ప్రవర్తన కలిగిఉండలన్నారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ ప్రజాసంరక్షణ సమితి వైస్ ప్రెసిడెంట్ సయ్యద్. ఇస్మాయిల్,ఆల్ ఇండియా షెడ్యూల్ కాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సోసైటి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ జి. మధు, పాస్టర్ శ్యాంపల్ తదితరులు పాల్గొన్నారు.



## పాలేరు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం

• జడ్పిటిసి, ఎంపీపీ

బంగారుపాలెం, జూలై 24, మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ ఆదేశాల మేరకు మన జిల్లా మంత్రి పుంగనూరు శాసనసభ్యులు పెద్దాయన రామచంద్రారెడ్డి సలహాల మేరకు. పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు వారి సందేశాలు మేరకు సోమవారం బంగారు పాలి మండలంలోని పాలేరు గ్రామపంచాయతీ సచివాలయం కేంద్రంలో జగనన్న సురక్షిత కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన కొత్త పథకాలను కొంతమంది ప్రజలకు కుల ధ్రువీకరణ పత్రం. రేషన్ కార్డులు. జడ్పిటిసి సోమశేఖర్. ఎంపీపీ అమరావతి. మండల కన్వేరు రామచంద్రారెడ్డి. స్థానిక సర్పంచి దీప వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి. ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి. తాసిల్దార్ బెన్ రాజ్. పలువురు సిబ్బంది వాలంటరీ అధికారులు రాజకీయ నాయకులు వారి ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ కార్యక్రమం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేయకుండా ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహిని దక్కిందని అన్నారు. గ్రామాల్లో నిరుపేదల కోసం ఇంటి పట్టాలు ఇంటి స్థలాలు జగనన్న ఇస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు రాజకీయ నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

## స్పందన వినతులకు సత్వర పరిష్కారం

• నగర కమిషనర్ డా. జె అరుణ



చిత్తూరు,జూలై 24,మనం న్యూస్ : స్పందన కార్యక్రమంలో అందే వినతులకు సత్వర పరిష్కారం చేయాలని నగర కమిషనర్ డా. జె అరుణ నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వినతులపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి విచారణ చేసి పరిష్కరించాలన్నారు. అనంతరం గతవారం అందిన వినతులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్పందన వినతులను ఎప్పటికప్పుడు పరిష్కరించి నివేదిక సమర్పించాలన్నారు. సోమవారం నాటి స్పందన కార్యక్రమంలో ఇంజనీరింగ్ -3, ప్రధాన కార్యాలయం -1, మెప్మా-1 మొత్తం ఐదు వినతులు అందాయి. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ వెంకట ప్రసాద్, ఎంహెచ్వో డా.లోకేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రైతులు వెళ్లే దారి బాటను మరమ్మతు చేయండి



తిరుపతి, జూలై 24, మనం న్యూస్: నాగలాపురం మండలంలో కృష్ణాపురం హరిజనవాడకు చెందిన రైతులు ప్రభుత్వం ఇచ్చిన నలబై సెంట్లు భూమిలో వ్యవసాయం చేస్తు వస్తున్నారు ఎనబై మంది పైగా రైతులు వ్యవసాయం సాగు చేసుకొని వస్తున్నారు .హరిజనవాడ నుండి పొలం ఉన్న చోటికి నాలుగు కి .మీ .దూరం ఉన్నది .ఇందులో రెండు కి .మీ .దూరం వరకు వెళ్లే దారి సరిలేక రైతులు ఇబ్బంది మరియు కష్టపడుతున్నారు .దారి బాట బాగుంటే వ్యవసాయానికి సంమంధించి వస్తువులు ఎత్తుకొని వెళ్లడానికి సౌకర్యంగా ఉంటాయి .కానీ ఏ వాహనాలు మాత్రం కాదు నడిచి వెళ్లేదానికి భయపడే పరిస్థితి గెడ్డి మరియు పిచ్చి మొక్కలు ఎక్కువ ఉన్నడం వలన మధ్యలో పాములు తిరుగుతుందని భయంతో పొలానికి వెళ్లే పరిస్థితి. ఈ విషయాన్నీ అధికారులికి కూడ తెలియపరిచాము అధికారులు చర్య తీసి రైతులు వెళ్లే దారిని మరమ్మత్తు చెయ్యాలని కోరుతున్నారు .ఈ విషయాన్నీ సంఘ సేవకులు జే.విక్రమన్ .గ్రామ పెద్ద ఎం .ఆనందన్ రైతులు తరపున అధికారులికి స్పందించడం జరిగినది.

# ఉధృత మిషన్ ఇంద్రధనస్సులో భాగంగా రొటీన్ వ్యాధి నిరోధక టీకా

• జిల్లా కలెక్టర్

చిత్తూరు,జూలై 24, మనం న్యూస్ : పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించిజిల్లాను మమ్స్, రుబెళ్ళ లేకుండా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యంగా ఉధృత మిషన్ ఇంద్రధ నస్సు కార్యక్రమం ను ప్రభుత్వం చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ తెలిపారు. సోమవారం జిల్లా సచివాలయం లోని సమా వేశపు జిల్లా కలెక్టర్ చాంబర్ నం దు జిల్లా కలెక్టర్ ఆ.ధ్వర్యంలో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావే శం వైద్య ఆరోగ్యశాఖ తో పాటు, ఐసిడిఎస్ ,పంచాయతీరాజ్, హ్యూ మన్ రిసోర్స్ డెవలప్మెంట్, ఎ డ్యుకేషన్ డిపార్ట్మెంట్ తో కలసి ని ర్వహిం చారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్ట ర్ మాట్లాడుతూ. వ్యాధి నిరోధక టీకాలు వేసుకోని 0-5 సంవత్స రముల లోపల పిల్లలను గర్భిణీల ను ఏఎన్ఎం,ఆశా ఇంటిం టి సర్వే నందు గుర్తించి అందరి సహకారం తో100% పూర్తి చేయా లనే లక్ష్యం గా ప్రతి ఒక్కరు బా.ధ్యతతో రా



బోవు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో ఆగస్టు 7 నుంచి 12 వర కు మొద టి విడతగా, సెప్టెంబర్ 11 నుంచి 16 వరకు రెండో విడతగా, అక్టోబర్ 9 నుంచి 14 వరకు మూడో విడతగా రొటీన్ వ్యాధి నిరోధక టీకా కార్య క్రమంతో నిర్వహించాలనన్నారు.. అందరూ సమన్వయం తో పనిచేసి 0-2 సంవత్సరంలోటీకాలు తప్పిపోయిన పి ల్లలకు, 2-5 సంవ త్సరంలోపల ఎంఆర్1,ఎంఆర్డిపిటి బూస్టర్ వేసు కొని పిల్లలకు వ్యాధి





నిరోధక టీకాలు వేయించి 2023 కి మమ్స్, రుబె ళ్ళ లేని జిల్లా మరియు రాష్ట్రం గా తీర్చి దిద్దాలన్నదే లక్ష్యంగా ఆ దిశ గా అందరూ పని చేయాలనన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆ రోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రభావతి దేవి, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ రవి రాజు, డి పి ఓ లక్ష్మీ, మలేరియా అధికారి శ్రీని వా సులు, సంబం ధింత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు



కాణిపాకం, జూలై 24, మనం న్యూస్: శ్రీ స్వామి వారి దేవసా ధనం నందు ఈరోజు చిత్తూరు ఏ.ఆర్ అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు గారి ఆధ్వర్యంలో ఆలయం నందు భద్రత చర్యలపై దేవస్థానం ఈ.వో వెంకటేశు గారితో కలిసి పర్యవేక్షించడం జరిగింది, ఆలయంలో భద్రత చర్యలు మరింత ప్రతిష్ట చేయాలి ఇంతకు ముందు జరిగిన సెక్యూరిటీ ఆడిట్ పై ఏమేం చర్యలు చేపట్టారు, ఇంకా ఏమైనా భద్రత పరికరాలు అవసరమా అనేదానిపైన ఈవో గారితో చర్చించి ఆలయ క్యూ లైన్ లో పరిసరాలలో మరియు ఆలయంలోపల పర్య వేక్షించరు, ఈ కార్య క్రమంలో ఈ.ఈ వెంకటా నారాయణ, కాణి పాకం ఎస్సై శ్రీనివా సరావు, మరియు బాంబు స్క్వాడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూలు కుంటలో మసీదు అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

• మంత్రికి వినతిపత్రం



కుప్పం, జూలై 24, మనం న్యూస్ : కుప్పం మండలం సం బంధించినూలుకుంట గ్రామపంచాయతీ లోపల్లె బాట కార్యక్రమంలో భాగంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి పర్యటిం చారు ముస్లిం సో దరులు మం త్రిగారిని కలసి మసీదు డెవల ప్మెంట్కో సం నిధులు మంజూరు చేయాల ని, రోడ్డు సౌకర్యం కల్పిం చాలని ముస్లిం సోదరులు కో రారు మంత్రిగారు సానుకూ లంగా స్పం దించి హామీ ఇచ్చారు ఈ కార్య క్రమంలో ఎమ్మెల్సీ భరత్, జడ్పి చైర్మన్ శ్రీ నివాసులు, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మ ణ్యం, వైఎస్ఆర్సిపి నాయకులు ఖలీల్, ఇమామ్ ఖాన్, చాన్ బాషా ప్యారిజాన్ వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు

## గంజాయి నిందితులకు డిఎస్పీ కౌన్సిలింగ్



మదనపల్లి క్రైమ్, జూలై, 24, మనం న్యూస్: గంజాయి నిందితులకు సోమవారం మదనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ లో డీఎస్పీ కేశప్ప కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమం రూరల్ సీఐ సత్యనారాయణ ఎస్ఐలు వెంకటేష్ సుధాకర్ ల ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి హాజరైన డిఎస్పీ మాట్లాడుతూ.. మద నపల్లి శివార్లలో ఉన్న కాలనీలలో గంజాయి కొన్నా, అమ్మిన, వినియోగిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, షీట్లు తెరుస్తామని పేర్కొన్నారు. మదనపల్లి పట్టణంతో పాటు, మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలోని వివిధ కాలనీలలో జరుగుతున్న గంజాయి వ్యాపారులపై ఉక్కు పాదం మోపి స్పెషల్ టీంతో ప ట్టుకుంటామన్నారు. ఇకపై ఎవరు గానీ గంజాయి అమ్మడం కొ నడం తాగడం వంటివి చేయరాదని హెచ్చరించారు. గంజాయి సరఫరా చేసే వారి పైన నిఘా పెంచడం జరిగిందని, వారిని కూడా త్వరలోనే అదుపులోకి తీసుకొని అరెస్టు చేస్తామని చెప్పా రు. గంజాయి వ్యాపారాలపై ఉక్కు పాదం మోపినట్టు తెలిపా రు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గంజాయి వ్యాపా రులు, కొన్నవారిపైన, గంజాయి తాగే వారి పైన కేసులు నమోదుచేసి వారిని తాసిల్దార్ ఎదుట చేయనున్నామని పేర్కొన్నారు.

## ఎన్సీఆర్సీ ఆర్టీఐ ఇన్ఛార్జిగా భరత్ కుమార్ నాయుడు




శ్రీకాళహస్తి, జూలై 24, మనం న్యూస్: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ఆర్టీఐ ఇన్ ఛార్జిగా శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన టి.భరత్ కుమార్ నాయుడును నియమించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఓ ప్రైవేటు పంక్షన్ హాలులో సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను వ్యవస్థాపకులు డాక్టర్ ఎంవీఎల్ నాగేశ్వరరావు ఈ నియామకపత్రాన్ని భరత్ కుమార్ నాయుడుకు అందజేశారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ నాయుడు మాట్లాడుతూ. వినియోగదారుల హక్కుల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు ఆ పదవి రావడానికి సహకరించిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు. ఎన్సిఆర్సి ఆర్టిఐ ఇన్చార్జిగా నియమితులైన భరత్ కుమార్ నాయుడుకు పలువురు అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీఆర్ సీ జాతీయ అధ్యక్షులు రాజ్ కుమార్, ఏపీ స్టేట్ డిప్యూటీ చైర్మన్ కోటేశ్వర బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలు కమ్యూనిస్టు పార్టీ కార్యాలయాలు

• సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ

తిరుపతి, జూలై 24, మనం న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయాలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక అని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ స్పష్టం చేశారు. సోమవారం ఉదయం తిరుపతి పరిధిలోని ఏబి బర్ధన్ కాలనీ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన బర్ధన్ కమ్యూనిటీ భవన్ నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాథ్ రెడ్డి ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయ స్థలానికి నిర్మాణానికి సహకారం అందించిన గణపతి నాయుడు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ మాట్లాడుతూ సమాజ హితం కోసం, ప్రజా సమస్యలు చర్చించేందుకు పార్టీ కార్యాలయాలు నిర్మించడం జరుగుతోంది అన్నారు. ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇవ్వడంలో విఫలం చెందుతున్న తరుణంలో సీపిఐ ఆధ్వర్యంలో భూములు ఆక్రమించి పంచడం జరిగింది అన్నారు. తిరుపతి పరిధిలో 20 కాలనీలు నిర్మించి వేలాది మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది అన్నారు. పేదలు వాడే చెప్పులు పై పెద్ద ఎత్తున జి ఎస్ టి విడిచి కేంద్రం కార్పొరేట్ కంపెనీలకు మంచి జరిగే నిర్ణయాలు చేస్తున్నారు అన్నారు. బర్ధన్ అతీ చిన్న వయసులో ఎం ఎల్ ఏ గా నాగపూర్ లో గెలుపొందారు అని అన్నారు. చివరి శ్వాస వరకు పార్టీ కార్యాలయం లో వున్నారు అని అన్నారు. పేద ప్రజల కోసం పేద ప్రజా సమస్యల పై పోరాటం చేసిన కామ్రేడ్ బర్ధన్ పేరుతో కాలనీ నిర్మించి ఆయన పేరుతో భవనం నిర్మాణం చేయడం అభినందనీయం అన్నారు.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ డ్రాప్ అవుట్స్ విద్యార్థుల్ని స్కూల్స్ లో చేర్పించేందుకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నగర పార్టీ కృషి చేయాలి అని పేర్కొన్నారు. పార్టీ కార్యాలయ నిర్మాణానికి సహకరించిన దాతలు గణపతి నాయుడు, శ్రీ విద్యకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమానికి శాఖ కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, జిల్లా కార్యదర్శి మురళి, కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, రాధాక్రిష్ణ, కుమార్ రెడ్డి, నదియా, నగర కార్యదర్శి విశ్వనాథ్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రసాద్, శివ, బాబు, ఎన్ డీ రవి, మంజుల, పద్మనాభ రెడ్డి, మంజుల తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ సీఆర్ సీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా రాధిక నియామకం



శ్రీకాళహస్తి, జూలై 24, మనం న్యూస్: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా తిరు పతికి చెందిన ఎస్.రాధికను నియమించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఓ ప్రైవేటు పంక్షన్ హాలులో సోమవారం జరిగిన కార్యక్రమంలో జాతీ య వినియోగదారుల హక్కుల కమిషను వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎంవీఎల్ నాగేశ్వరరావు ఈమెకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ తనకు ఎన్ సీఆర్ సీ రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తన ని యామకానికి సహకరించిన వారందరికీ రాధిక కృతజ్ఞతలు తెలియచే శారు. తనకు అప్పగించిన బాధ్యతలు మనస్సాక్షిగా నిర్వహిస్తా మ న్నారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తామన్నారు. రాధిక ఉన్నత విద్యావంతురాలు శ్రీకాళహస్తి పట్టణంలోని పలు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయురాలిగా పనిచేశారు. ఎన్సిఆర్సి రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శిగా నియమితులైన రాధిక కు పలువురు మిత్రులు శ్రేయోభిలాషులు బంధుమిత్రులు అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ సి ఆర్ సి జాతీయ అధ్యక్షులు రాజ్ కుమార్ దారు,ఎన్ సీఆర్ సీ ఏపీ డిప్యూటీ చైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్పందనకు 294 అర్జీలు



చిత్తూరు, జూలై, 24 మనం న్యూస్ : స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు పేర్కొ న్నారు.సోమవారం ఉదయం ప్రతి సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే స్పందన జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డి.ఆర్.ఓఎన్. రాజశేఖర్తో, కలసి జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వ చ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు.మొత్తం: 294 అర్జీలు రాగా..ఇందులో శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ శాఖకు సం బంధించి 213, జిల్లాఎండోమెంట్ 1, జిల్లా ఎంప్లాయ్ మెంట్ 1,జిల్లా పంచాయతీ రాజ్ శాఖ7,పోలీసు శాఖ 1,నగర పాలక సంస్థ 2, గురు కులం1,డ్వామా 1, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ 1,నేషనల్ హై వే 1,ఏ పి ఎస్ ఆర్ టి సి 1,డి యం హెచ్ ఓ 2,డి సి హెచ్ఎస్ 1,ఎపిఎ స్పిడిసిఎల్1,సిరికల్చర్ 1,జిల్లా సబ్ రిజిస్ట్రార్ 1,బి సి వెల్ఫేర్ 1, జిల్లా హౌసింగ్ శాఖ 6, పెన్షన్, రేషన్ కార్డులు ఇతరులు 50. అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు, జిల్లా జాయింట్ కలెక్టర్,డి.ఆర్.ఓ, జడ్పీ సి ఈ ఓ ప్రభాకర్ రెడ్డి, వినతు లను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధా న్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్ర.దాన కార్యదర్శి, స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల మీద తరచూ స మీక్షిస్తున్నారని, జిల్లా అధికారులు వచ్చిన అర్జీలమీద సత్వరం చర్య లు గైకొని పరిష్కరించాల్సిందిగా డి.ఆర్.ఓను మరియు జిల్లా అధికారు లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## మాకు గృహాలు మంజూరు చేయండి



పూతలపట్టు, జూలై 24, మనం న్యూస్: పూతలపట్టు మండలం రంగంపేట క్రాస్ గువ్వల కాలనీకి చెందిన యానాదులు మాకు ప్రభుత్వం స్థలం కొని ప్రభుత్వ గృహాలు మంజూరు చేయాలని సోమ వారం స్పందన కార్యక్రమంలో తాసిల్దార్ విజయభాస్కర్ కి మొరపెట్టుకు న్నారు. మీ స్వగ్రామానికి వచ్చి కుటుంబాలను పరిశీలించి బియ్యంకార్డు, ఆధార్ కార్డు ఉన్నవారికి ప్రభుత్వ గృహాలను మంజూరుకు జిల్లా అధికారులకు పంపిస్తానని తాసిల్దార్ తెలిపారు.

## రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల ఓట్లు ఇంటి నెంబర్లు లేకుండా ఉన్నాయి

• ఎన్నికల సంఘం ఓట్లు గురించి నిజా నిజాలూ తేల్చాలి

• ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్



కుప్పం, జూలై 24, మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటి కి సంబంధించి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్ మాట్లా డుతూఓట్ల వెరిఫికేషన్ లో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రెండు లక్షల ఓట్లు ఇంటి నెంబర్ లేకుండా బయట పడ్డాయి ఇందులో ఎన్ని దొంగ ఓట్లు ఉన్నా యో ఎన్నికల సంఘం నిజానిజాలు నిగ్గుతేల్చాలిఒక్క పుంగనూరు లో మాత్రం రెండువేలకు పైగా ఇంటి నెంబర్లు లేకుండా ఓటర్లు ఉన్నాయిఈ విష యంపై రాష్ట్ర, కేంద్ర ఎన్నికల అధికారులకు పిర్యాదుచేస్తాం పెద్దిరెడ్డి కుప్పంలో మాట్లాడుతూ 25వేలకు పైగా దొంగ ఓట్లు ఉన్నాయని అంటున్నారు ఇప్పుడు పుంగనూరు లో బయటపడ్డ వాటికి ఏమి సమాధానం చెప్తారు కుప్పంలో దొంగ ఓట్లు ఉంటే తీసేయండి మేము సహకరిస్తాం టీడీపీ తరుపున మేమే 12 వేలకు పైగా చనిపోయిన వారు, బయట స్థిరపద్ద వారి వివరాలు ఇచ్చాము గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో తిరుపతి లో జరిగిన దొంగ ఓట్ల బాగోతంలో అధికారులు సస్పెండ్ అయ్యారు అధికారులు ఓటర్లను అన్యాయంగా ,అక్రమముగా తీసేస్తే చట్ట పరంగా, న్యాయపరంగం కేసులు వేస్తాంఅని అన్నారువాలంటీర్ పేరుతో కార్యకర్తలు ఓటర్ వెరిఫికేషన్కి వెళ్తున్నారు బిఎల్ వో లతో పాటు వాలంటీర్లు వెళ్తే ప్రయివేటు కేసులు వేయడంతో పాటు ఎలక్షన్ కమిషన్ కి పిర్యాదు చేస్తామనిమంత్రి పెద్దిరెడ్డి నియోజకవర్గంలో సుమారు 10 వేల దొంగ ఓట్లు ఉన్నాయి కుప్పంలో తిరుగుతున్న పెద్దిరెడ్డి దీనిపై సమాధానం చెప్తారా అని టిడిపి ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్ అన్నారు.

## శ్రీనివాస సేతు తుది దశ పనులు పూర్తి చేయండి

• ఎమ్మెల్యే భూమన

• శ్రీనివాససేతు పనులను పరిశీలించిన మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత

తిరుపతి కార్పొరేషన్, జూలై 24, మనం న్యూస్ : తిరుపతి శ్రీనివాస సేతు తుది దశ పనులను వేగవంతం చేయాలని తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి బస్టాండ్ వద్ద రైల్వే వంతెనపై జరుగుతున్న పనులను సోమవారం తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనుల గురించి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డికి కమిషనర్ హరిత వివ రిస్తూ రైల్వే వంతెనపై ఇప్పటికే అతి కిలకమైన ఆరు గెడ్డెర్లను అమ ర్చడం జరిగిందని, ఆ గెడ్డెర్లపై డెక్ స్లాబ్ పనులు జరుగుతున్నాయని, ఆ తరువాత బిటి రోడ్డు వేయడంతో పనులు పూర్తి అవుతాయని వివ రించారు. ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ ఇప్పటికే మూడు దశలుగా శ్రీనివాస సేతును ప్రారంభించడం జరిగిందని, ఈ నాల్గవ దశ పూర్తి అయితే శ్రీనివాస సేతు మొత్తం పూర్తి అయినట్లైనని చెబుతూ, ఈ నెల ఖారకి పనులు మొత్తం పూర్తి అవ్వాల్సిందేనని పనులు చేపట్టిన ఆఫ్కా న్ సంస్థ ప్రతినిధి రంగస్వామికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. మొదట తిరుచానూరు మ్యాంగో మండి వద్ద నుండి శ్రీనివాస సేతు ఫ్లైఓవర్పై ప్రయాణించి, కిలక దశ పనులు జరుగుతున్న రైల్వే వంతెనపై భాగానికి వచ్చి ఎమ్మెల్యే భూమన, మేయర్ డాక్టర్ శిరీష, కమిష నర్ హరిత పనులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశే ఖర్ పాల్గొన్నారు.

## వన్నెకుల క్షత్రియులకు మండలంలో కమ్యూనిటీ హాలుకు స్థలం కేటాయించండి

• స్పందించిన రాష్ట్ర బీసీ నాయకులు కుమార్ రాజా

బంగారుపాలెం, జూలై 24, మనం న్యూస్: చిత్తూరు జిల్లా, బంగారుపాలెం మండలం లోని వన్నెకుల క్షత్రియ సొసైటీ నాయకులు బంగారుపాలెం మండలంలో వన్నెకుల క్షత్రియ సొసైటీ కమ్యూనిటీ హాల్ కు స్థలం కేటాయించాలని రాష్ట్ర కార్పోరేషన్ పాలఏకిరి చైర్మన్ కుమార్ రాజాకి కలసి విన్నవించారు.తక్షణమే ఆయన స్పందించి మండల ఎమ్మార్వో బెన్ రాజుతో మాట్లాడి కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు మాట్లాడడం జరిగింది. మా యొక్క సమస్యలను బంగారు పాల్యం అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిఐ నాగరాజురావుకి విన్నవించడం జరిగింది. ఆ తర్వాత సంఘ నాయకులు సి నాగరాజు రావు ని దుశ్శాలువలవులతో ఘనంగా సన్మానించారు. సంఘ నాయకులతో సీఐ మాట్లాడుతూ, మీకు ఎటువంటి సమస్య ఉన్న మాద్వారా సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని సిఐ నాగరాజు రావు వారికి హామీ ఇచ్చారు. తదుపరి రాష్ట్ర వైఎస్ఆర్సిపి లీగల్ అడ్వకేట్ తోట పురుషోత్తం గారిని కలిసి తమ సమస్యల పట్ల చొరవ తీసుకోవాలని ఆయనకు విన్నవించడం జరిగింది.తక్షణమే ఆయన స్పందించి మీకు ఎటువంటి సమస్యలు ఉన్న నేను మీ వెన్నంటే ఉంటానని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ మండల సొసైటీ ప్రెసిడెంట్ హేమగిరి గౌండర్, సెక్రెటరీ బి. సురేష్ గౌండర్, కమిటీ సభ్యులు కనకాద్రి, దేవేంద్ర, కలకశెట్టి, బాల, బాబు,రాజేష్,గంగాధర్, శేఖర్, త్రిమూర్తి, మోహన్,అనసూయమ్మ, చిన్నప్ప, దాము,సుబ్రహ్మణ్యం, లక్ష్మీపతి, ప్రకాష్,జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సుడిగుండంలో దేవనకొండ పట్టణ దళిత బాంధవుల జీవితాలు

- మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ



దేవనకొండ, జులై 24, మనం న్యూస్ : భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా దేవనకొండ పట్టణం దళిత కాలనీలో పర్యటించారు. ముఖ్యంగాప్రజలకు మాయమాటలు చెప్పి ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన గెలిచిన తర్వాత ఈకాలనీ ప్రజలగోడు పట్టించుకున్న పాపాన పోలేదు.అందువల్ల సుజాతమ్మ ఇక్కడ మహిళల, దళిత బాంధవులు సమస్యలను ఒక్కొక్కటిగా అడిగి తెలుకొన్నారు. అలాగే కొందరు నిరుద్యోగ యువతీ యువకులు ప్రయివేటు కంపెనీలలో ఉద్యోగాలకు వెళ్ళటానికి అవకాశం కల్పించారు. అలాగే మిషన్ భగీరథ పోస్టర్ ను కూడా విడుదల చేశారు.ఈకార్యక్రమంలో దేవనకొండ మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు వివిధ దెలలో ఉన్న నాయకులు, యూత్ లీడర్స్, యూత్, నందమూరి ఫ్యాన్స్ కోట్ల అభిమానులు అలాగే సంఘాల నాయకులు,కార్యకర్తలు భారీఎత్తున పాల్గొనడం జరిగింది.

## రాఘవేంద్రుని ఉత్సవాలకు గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఆహ్వానం



మంత్రాలయం, జూలై 24, మనం న్యూస్ : మంత్రాలయంలో ఆగస్టు 29 నుంచి 4 వరకు జరుగు 352 వ, శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధన మెత్సవాలకు రావాలని కోరుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ నజీర్ కు సోమవారం మంత్రాలయం శ్రీ మఠం మేనేజర్ శ్రీనివాసరావు, సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి , పురాణిక్ లు శేషవస్త్రం, రాఘవేంద్రస్వామి మెమోంటో, ఆహ్వాన పత్రికను అందజేశారు. శ్రీ ఆరాధన మెత్సవాలో భాగంగా 31 తేదీన జరిగే పూర్వారాధన విచ్చేసి శ్రీ రాఘవేంద్ర స్వామి కపా కటాక్షం, ఆశీస్సులు పొందాలని కోరారు.

## రూ.లక్ష విలువ చేసే కర్నాటక మద్యం స్వాధీనం

- వాహనం సీజ్, వ్యక్తి పరారీ



మంత్రాలయం, జూలై 24, (మనం న్యూస్) : అక్రమంగా తరలిస్తున్న రూ. లక్ష లు విలువ చేసే కర్నాటక మద్యం స్వాధీనం చేసుకుని, సెబ్ పోలీసులు వాహనాన్ని సీజ్ చేశారు. సెబ్ పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, మండల పరిధిలోని మాలపల్లి క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా, గుర్తు తెలియని వ్యక్తి మహేంద్ర స్కార్పియో వాహనాన్ని వదలి పరారీ అయ్యాడు. వాహనం దగ్గరకు వెళ్లి తనిఖీ చేయగా, అందులో కర్నాటకకు చెందిన 20 బాక్సుల్లో 1920(90 ఎంఎల్) ఒరిజినల్ ఛాయిస్, విస్కీ టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని, వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పరారీలో ఉన్న వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపట్టామని అన్నారు. తనిఖీల్లో సెబ్ ఎస్సై సోమశేఖర్ రావు, హెడ్ కానిస్టేబుల్స్ గోపాల్, లింగ ప్రసాద్, గౌస్ రబ్బాని, కానిస్టేబుల్స్ రామచంద్రుడు, నరసింహ రెడ్డి, రాధమ్మ తదితరులు ఉన్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



బేతంచర్ల, జూలై 24, (మనం న్యూస్) : మండల పరిధిలో గూటు పల్లె గ్రామానికి చెందిన బాలు 46 సం,, రైతు ఆత్మహత్య చేసుకున్నాడు అన్న సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు మతుని భార్య రాములమ్మ ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ రమణ కేసు నమోదు చేశారు వివరాల మేరకు గూటు పల్లె లో నివాసం ఉంటున్న బాలు అనే రైతు తన సొంత పొలం రెండు ఎకరాల తోపాటు కౌవులకు మరికొన్ని ఎకరాలలో పంటను సాగు చేశారు దిగుబడి రాక అప్పులు అధికం కావడంతో ఇంటిలో ఎవరు లేని సమయంలో ఇంటిలో ఉరి వేసుకున్నాడు భార్య ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ రమణ కేసు నమోదు చేసి మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లెకు తరలించారు భార్య రాములమ్మ ఇద్దరు కుమారులు కుమార్తె ఉన్నారు.

# జగనన్న సురక్ష సర్వీస్ రిక్వెస్ట్‌లను క్లియర్ చేయండి

- జగనన్నకు చెబుదాం - స్పందన ఫిర్యాదులను వేగవంతంగా సంతృప్తి స్థాయిలో పరిష్కరించండి
- జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్




నంద్యాల ప్రతినిధి, జులై 24, మనం న్యూస్ : జగనన్న సురక్ష సర్వీస్ రిక్వెస్ట్ లను వితిన్ ఎస్ఎల్ఏ లో క్లియర్ చేయాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమంలో కలెక్టరుతోపాటు డిఆర్వో పుల్లయ్య తదితర జిల్లాధికారులు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా స్వీకరించిన సర్వీస్ రిక్వెస్ట్ లను వితిన్ ఎస్ఎల్ఏలో క్లియర్ చేయాలని సంబంధిత నియోజకవర్గాల అధికా రులు, మండల సురక్ష బందాలను ఆదేశించారు. జగనన్నకు చెబుదాం ఆడిట్‌లో ప్రజల సంతప్తి స్థాయికి సంబంధించి గుర్తించిన అంశాలను సంబంధిత అధికారుల దష్టికి తీసుకెళ్లి పరిశీలించాలన్నారు. పాణ్యం, గడివేముల, శ్రీశైలం తదితర మండలాల్లో పెండింగ్ ఉన్న ఈకేవైసీని పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరైన పనులు పూర్తి చేయడంతో పాటు ఇంకా ప్రారంభించని పనులు గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను సత్వరమే నాణ్యతతో అర్జీదారుడు సంతప్తిచెందేలా నిర్ణీత గడు వులోపు సంబంధిత అధికారులు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో 215 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎ ల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం "స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023" వాల్ పోస్టర్లను జిల్లా క లెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, డిపిఓ మంజుల వాణి తదితర అధికారులు ఆవిష్కరించారు.

## జిల్లెడబుడకలలో గడప గడపకు మంత్రి పర్యటన



దేవనకొండ 24 జులై మనం న్యూస్ : దేవనకొండ మండలంలోని జిల్లేడుబుడకల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వర్యులు గుమ్మనూరు జయరాం సచివాలయ సేవలు గురించి ఆరా తీసిన మంత్రి, ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చూపకూడదని అధికారులకు ఆదేశం. వానను సైతం లెక్కచేయకుండా గడప గడపకు మన ప్రభుత్వం, జిల్లేడు బుడకల గ్రామ పంచయతీల్లో వివిధ సంక్షేమ పథకాలు మొత్తం 8కోట్ల 02లక్షలు జిల్లేడుబుడకల ఓబుళాపురం, మాదాపురం, గ్రామాలలో మౌలిక సదుపాయాలు మౌలిక సదుపాయాలైన డ్రైనేజీ కాలువకు సీసీ రోడ్లుకు ప్రణాళికలు సిద్ధం చేసి పనులను ప్రారంభించండి.ఈ గ్రామంలో జగనన్న సురక్ష ద్వారా 427మందికి లబ్దిదారులకు పంపిణీ చేశారు. గ్రామంలో చర్చి నిర్మాణం పూర్తి కోసం టైల్స్ ఏర్పాటు కషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు గుమ్మనూరు జయరాం గారు ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం చూపకూడదని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు శ్రీ గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. సోమ వారం దేవనకొండ మండలం జిల్లేడుబుడకల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రివర్యులకి తప్పట్లు, పూలమాలలు, బాణసంచా, శాలువాలతో గ్రామ ప్రజలు, నాయకులు మరియు అధికారులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. మొదట గ్రామంలోని గ్రామ సచివాలయాన్ని సందర్శించి గ్రామ సచివాలయ సిబ్బందితో ప్రజలకు అందిస్తున్న సేవలు గూర్చి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు సేవలయాలు అని అన్నారు.లిసచివాలయాల ద్వారా ఇంటి ముంగిటకే పాలన...దేశంలో ఇప్పటి వరకు ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను తెచ్చింది. అవినీతికి కానీ, వివక్షతకు కానీ తావు ఇవ్వకూడదని, పరిపాలన అన్నది ప్రజలకు చేరువ కావాలన్న ప్రధాన ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై యస్ జగన్ మోహన్ రెడ్డి ఈ సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారని అన్నారు. గ్రామ,వార్డు సచివాలయాల్లో దాదాపు 35 ప్రభుత్వ శాఖలకు సంబంధించి 500 సేవలు అందుబాటులో ఉండటం ద్వారా ప్రజలకు నేరుగా గ్రామస్థాయిలోనే మెరుగైన సేవలు సచివాలయం ద్వారా పొందడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ తమకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందలేదని బాధపడే సమస్య ఇకపై ఉండదు.ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యం. ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఈ గ్రామ సచివాలయాలు ప్రజలు బాగా సద్వినియోగం చేసుకోనులా సచివాలయం సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం! ప్రజా సంక్షేమమే ఈ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. అనంతరం మంత్రివర్యులు జోరు వానలో సైతం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.జగనన్న మూడున్నర ఏళ్ళ పాలనలో రాష్ట్రంలోని ప్రతి గడపలో అర్హతల ప్రకారం సంక్షేమ ఫలాలు లభించాయని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకునే నూతన ఒరవడికి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలను ఎలా కత్తిరించాలా అనే ఆలోచనతో పరిపాలన చేయగా నేడు మన జగనన్న ప్రభుత్వం అర్హులను వెతికి మరీ లబ్ధి చేకూర్చుతోందన్నారు. పారదర్శక పాలన అంటే ఇదే అని పేర్కొన్నారు. సంక్షేమ ఫలాల ద్వారా జిల్లేడు బుడగల గ్రామ పంచాయతీలో దాదాపు మొత్తం 8కోట్ల 02లక్షలు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పైసా అవినీతి లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. అర్హులై ఉండి ఏ ఒక్కరూ లబ్ధి అందకుండా మిగిలిపోకూడదన్న తపన, తాపత్రయంతో ప్రతి ఇంట్లో ఏ చిన్న సమస్య ఉన్నా దానిని పరిష్కరించాలన్న చిత్తశుద్ధితో జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మరో ప్రతిష్టాత్మక కార్యక్రమం 'జగనన్న సురక్ష'. ఇప్పటికే రాష్ట్రంలో శాచ్యురేషన్ పద్ధతిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ మంచి చేసిన జగనన్న ప్రభుత్వం. అర్హులై ఉండి ఏ కారణంతోనైనా ఇంకా ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో ఈ 'జగనన్న సురక్ష' ద్వారా ఇంటింటినీ దర్శించింది. తద్వారా వారికి లబ్ధి చేకూర్చడంతో పాటు వారికింకేమైనా సర్టిఫికెట్లు జనన, మరణ, కుల, సీసీఆర్సీ, రేషన్ కార్డు డివిజున్, హౌస్‌హోల్డ్ డివిజన్, ఇన్‌కమ్ మొదలైన 11 రకాలు ధ్రు వీకరణపత్రాలు అవసరమైతే సర్వీస్ ఫీజు లేకుండా వాటిని ఉచితంగా అందించనుంది. కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా.. లంచాలకు, మివక్షకు తావులేకుండా.. నూటికి నూరు శాతం సంతప్త స్థాయిలో పార దర్శకంగా సంక్షేమ ఫలాలు అందించాలన్నదే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రతి ఇంటికీ వెళ్లి సుమస్యలేమైనా ఉంటే తెలుసుకుని పరిష్కారం చూపించే దిశగా చేస్తున్న వినూత్న కార్యక్రమం ఈ 'జగనన్న సురక్ష పథకం ద్వారా గ్రామంలో 427 మంది దరఖాస్తు చేసుకోగా వారందరికీ కుల, ఆదాయ, 11 రకాలైన పత్రాలను పైసా అవినీతి లేకుండా దరఖాస్తు చేసుకునేవారికి అందజేయడం జరిగింది అన్నారు.జిల్లేడుబుడకల ఓబుళాపురం, మాదాపురం, గ్రామాలలో మౌలిక సదుపాయాలైన డ్రైనేజీ కాలువకు సీసీ రోడ్లుకు గ్రామ సచివాలయ రూ 20 లక్షల నిధులతో ప్రణాళికలు సిద్ధం చేసి పనులను ప్రారంభించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేసించారు.

## గిరిజనులను వేధిస్తున్న అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలి



నంద్యాల ప్రతినిధి, జూలై 24, మనం న్యూస్ : అడవుల్లో జీవనం సాగించే గిరిజనులకు జీవనోపాధిలో ఆవులను మేపనివ్వకుండా అటవీ శాఖ అధికారులు వేధిస్తూ ఉండడం దుర్మార్గమని ఏపీ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్రఅధ్యక్షుడు రాజు నాయక్ ధ్వజమెత్తారు.సోమవారం స్పందనలో కలెక్టర్ మనజీర్ జిలాని కు వెలుగోడు మండలం గట్టు తాండ వాసులతో కలిసి తాము అటవీశాఖ అధికారుల నుండి ఎదుర్కొంటున్న సమస్యలను వేధింపులను గట్టు తాండవాసులు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ వందల సంవత్సరాల పూర్వం నుండి గట్టు తండా వాసులు 30 కుటుంబాలు అడివిలో నివసిస్తూ ఆవులను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆ తండా వాసులకు మరో ఆధార్యం లేదు. అడవి తల్లినే నమ్ముకుని అడవిలో ఆవుల మేతకు మేపుకుంటుంటే వెలుగోడు రేంజ్ అధికారి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ అడవి తనదేనని భావించి గిరిజనుల పట్ల దుస్సాహసానికి పాల్పడుతూ వారికి మానసికంగా వేధింపులు గురి చేస్తున్నారని కలెక్టర్ ముందు మొరపెట్టుకున్నారు. ఆవుల మందలను అడవిలో మేపనివ్వకుండా వెనక్కి పంపించే ప్రయత్నం చేయడం దుర్మార్గమని అన్నారు. ఆవులకు ఒక్కరోజు మేత లేకపోతే మతి చెందే అవకాశం ఉందని కలెక్టర్ దష్టికి తీసుకొచ్చారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు గిరిజనుల పట్ల వివక్షత వీడి నోరులేని మూగజీవాలకు రక్షించి అడవిలో ఆవుల మందలను మేపడానికి అనుమతి ఇవ్వాలని కోరారు.. ఈ సమస్య పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున తండావాసులతో కలిసి వెలుగోడు రేంజ్ కార్యాలయం వద్ద రోజు వారీగా ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని అన్నారు. స్పందించిన జిల్లా కలెక్టర్ గిరిజనులు పడుతున్న అవస్థలపై జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ వెంటనే స్పందించి స్పందనలో నుంచే ఆత్మకూరు డిఎఫ్‌ఓకు ఫోన్ చేశారు అయితే వారు కాల్ లిఫ్ట్ చేయలేకపోవడంతో గిరిజన సంక్షేమ శాఖ అధికారికి సమస్య గురించి తెలిపి ఇది వెంటనే పరిష్కరించి ఆవులను మేపుకోవడానికి అడవిలో అనుమతి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్కు జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ రవి నాయక్ గట్టు తండావాసులు కతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిపిఎస్ రా ష్ట్రసహాయ కార్యదర్శి రవి నాయక్, గట్టు తాండ గ్రామ పెద్ద కోడావత్ సక్రు నాయక్, వెలుగోడు వైస్ ఎంపీపీ కోడావత్ శంకర్ నాయక్, గోన బద్ధు నాయక్, రెడ్డి నాయక్, చిన్న నాయక్, జిపిఎస్ సోషల్ మీడియా వి క్రమ్ నాయక్ బాలు నాయక్, మరియు తండావాసులు పాల్గొన్నారు.

## విశ్వమానవ సమానత్వం కాంక్షించిన వారు గుర్రం జాషువా



పత్తికొండ జూలై 24 మనం న్యూస్ : పత్తికొండ పట్టణంలో ఉన్న శాంతి టాలెంట్ పాఠశా లలో అభ్యుదయ రచయితల సంఘం(అ రసం)ఆధ్వర్యంలో నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 52వ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు ముందుగా ఆయ న చిత్ర పటానికి పూలమాలవేసి నివాళల ర్పించారు.అనంతరం పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు విజయలక్ష్మి అధ్యక్షతన స మావేశం జరిగింది.ముఖ్య అతిథులు అర సం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్య నారాయణ హాజరై వారు మాట్లాడుతూ గుర్రం జాషువా విశ్వమానవ సమానత్వం కాంక్షించి కవిత్వం రాశారని ఆయన అన్నా రు.ఆయన సామాజిక ప్రయోజనాన్ని కోరు తూ రచనలు చేశారు.తన కవిత్వాన్ని ఆ యుధంగా చేసుకొని మూఢాచారాలు పైన తన కలం జులిపించి ప్రతిఘటించారు అ న్నారు. ఆధునిక తెలుగు కవులలో స్థానం పొందిన కవి జాషువా అన్నారు. నేటి ఆధు నిక కవులకు మార్గదర్శి,దిక్సూచి గుర్రం జా షువా అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు నాగరాజు, హమీద్, రహంతుల్లా మ రియు ఉపాధ్యాయునులు మహబూబి,వి జయభారతి, ఈశ్వరి, శాంతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యమ సారధి అయ్యంకి వెంకట రమణయ్య జయంతి



పత్తికొండ, జూలై, 24, మనం న్యూస్ : పత్తికొండ శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్య మ సారధి అయ్యంకి వెంకట రమణయ్య 133వ జయంతి సందర్భంగా గ్రంథాలయ అధికారి రామ్ కుమార్ అద్వర్యంలో మం డ్రోపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యుడు ఖాసీం సాహెబ్ అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సమాజంలోనెలకొన్న సాంఘిక సమానత్తులు వెనుకబాటుతనా న్ని తరిమేసేందుకు గ్రంథాలయాల అవశ్య కత ఎంతైనా ఉందని భావిం చి వాటి వ్యా ప్తికి విశేషంగా కషి చేసినాడు అని బిపిన్ చంద్ర పాల్ ప్రభావంతో స్వాతంత్ర ఉద్యమం లో చురుకుగా పాల్గొ న్నాడని1919లో చె న్నైలో అఖిలభారత గ్రంథాలయ మహాసభ లు నిర్వహించాడని ఆంధ్రభారతి గ్రంథాల సర్వస్వం వివిధ ప త్రికలను స్థాపించాడని ఈయన సేవలకు గుర్తించి హట్సాప్ ప్రభుత్వం పద్మశ్రీ బిరుదును ప్రధానం చేసిందని తెలియజే శారు ఈ కార్యక్రమంలో పాటకు లు వీర ప్రతాప్ దేవీ నారా యణ శంకర్ మ రియు గ్రంథాల సహాయకురాలు నాగరత్న మ్మ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటికి వెళ్లి మినీ మ్యాన్ పోస్ట్ ప్రజలకు వివరించిన కేఈ శ్యామ్

పత్తికొండ, జూలై 24, మనం న్యూస్ : పత్తికొండ పట్టణంలో18వార్డు 19 వార్డులలో మినీ మేనిఫాస్ట్ మహాశక్తి ప్రోగ్రాంలో భాగంగా సో మవారం పత్తికొండ తెలుగుదేశం పార్టీని యోజకవర్గ ఇన్చార్జ్‌కె ఈ శ్యాంబాబు ఇం టింటికి వెళ్లి మిని మేని ఫాస్ట్ మహాశక్తి గు రించి ప్రజలకు వివరంగా వివరించారు ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడు తూ త్వరలో ఎన్నికలు వస్తున్నాయని, అప్పుల పాలైన ఆంధ్రప్రదేశ్ కు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చాలా అవసరమని ఆయన అభివద్ధిని ఆంధ్రప్ర దేశ్ లో ప్రతి ఒక్కరు ఆయన పరిపాలన కా వాలని కోరుకుంటున్నారని ప్రజలకు తెలి యజేశారు మినీ మేనిఫో స్ట లో ఉన్న పథ కాలను చూసి అధికార పార్టీకి వణుకు పు ట్టిందని ఆయన అన్నారు త్వరలో మరికొన్ని మెనీపోస్టులు విడుదల అవుతున్నట్లు ఆయన అన్నారు ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్దఎ త్తున హాజరయ్యారు.

# మణిపూర్ ఘటన దోషులను ఉరి తీయాలి

- దేశంలో మహిళలకు రక్షణ ఎక్కడ..?
- మహిళలకు రక్షణ కల్పించలేని ప్రధాని మోడీ రాజీనామా చేయాలి
- ఆర్వైఎఫ్ డిమాండ్

ఓర్వకల్లు, జూలై 24, (మనం న్యూస్) : మణిపూర్ రాష్ట్రంలో కుకి మహిళలపై లైంగిక దాడికి పాల్పడి దారుణంగా హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించి, బహిరంగంగా ఉరితీయాలని ఆర్వైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ డిమాండ్ చేశారు. మణిపూర్ లో జరిగిన ఘటనకు వ్యతిరేకంగా రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్(ఆర్వైఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం ఓర్వకల్లు బస్టాండ్ కూడలిలో విద్యార్థినీలతో మానవహారంగా నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్, ప్రగతిశీల విద్యార్థి సంఘం(పీఎస్యు) జిల్లా అధ్యక్షుడు అయ్యన్నలు మాట్లాడుతూ.. మానవత్వాన్ని మంటగలిపేలా మణిపూర్ లో కుకి తెగకు చెందిన మహిళలను వివస్త్రలను చేసి సామూహిక అత్యాచారం జరిపిన సంఘటనను యావత్ భారతదేశం ఖండిస్తోందన్నారు. మే 4న జరిగిన ఈ ఘటనలో శాంతి భద్రతల పరిస్థితులు ఇంతలా దిగజారి పోతున్నా బిజెపి ప్రభుత్వం అక్కడి ముఖ్యమంత్రిని ఇంకా కాపాడేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. మణిపూర్ అల్లర్లపై ప్రధాని స్పందించేందుకు 80 రోజులు పట్టిందని ఇంతకాలం ప్రధాని ఎందుకు మౌనంగా ఉన్నారని వారు ప్రశ్నించారు. రెండు నెలలకు పైగా రాష్ట్రంలో హింస చోటు చేసుకుంటున్నా బీజేపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. మణిపూర్ లో పరిస్థితులు చేయి దాటిపోతున్నప్పుడు మౌనంగా ఉండడం సమస్యకు పరిష్కారం కాదన్నారు. హింసాకాండకు పాల్పడిన నిందితులపై ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం బిజెపి ఓటు రాజకీయాలకు



నిదర్శనమన్నారు. మణిపూర్ ఘటనపై యావత్ భారతదేశం ఒక తాటిపై నిలబడి ఇలాంటి అమానుషమైన ఘటనలను తీవ్రంగా ఖండించాలని, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని మహిళలను అగౌరపరిచే వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, విష్ణు, రామ్, మాధవి, లక్ష్మి, కవిత, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు

- ప్రమాదాలకు నిలయంగా మారిన కేజీ రోడ్డు



జూపాడు బంగ్లా, జూలై 24, (మనం న్యూస్) : కర్నూలు గుంటూరు రహదారి గుంతలమయంగా మారి ప్రమాదాలకు నిలయంగా ఉందని నేషనల్ హైవే అధికారులకు కళ్ళు కనిపించడం లేదా అని ఈ రోడ్డుపై ప్రయాణించే అధికారులైన స్పందించి గుంతలను పూడ్చాలని సిపిఐ జిల్లా నాయకులు ఎం రమేష్ బాబు, శేషన్న లు డిమాండ్ చేశారు. సోమవారం మల్లెమ్ గ్రామంలో కేజీ రోడ్డుపై గుంతలను పూడ్చాలని సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం రాకపోకలకు నిలయంగా మారిన కేజీ రోడ్డు గుంతల మయంగా మారిందని గతంలో కాంట్రాక్టర్ నాణ్యత లేకుండా రోడ్డు వేయడం వల్లనే ఈ గుంతలు ఏర్పడ్డాయని అధికారులు మామూళ్లకు అలవాటు పడి రోడ్డును పాడు చేస్తున్నారని అన్నారు. ఆర్ అండ్ బి మరియు నేషనల్ హైవే అధికారులు ఉద్యోగాలు చేస్తున్నారా లేదా అని ప్రశ్నిం చారు.. నందికొట్కూరు నుండి ఆత్మకూరు వరకు అనేక గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు హాస్పటల్లో చికిత్సలు పొందుతున్నారని ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వేయడం తగదు అన్నారు. తక్షణమే నందికొట్కూరు నుండి ఆత్మకూరు వరకు ఏర్పడిన గుంతలను పూర్చకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటానికి సిద్ధపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు నరసింహ,రాజు మౌలాలి, భాష గ్రామస్తులు ఆనందం, మోహన్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయండి



ఎమ్మిగనూరు, జూలై 24, మనం న్యూస్ : నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రభుత్వ ,ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ,విద్యార్థులు సహకరించి బంద్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చిరు ఆర్వి ఎఫ్ జిల్లా అధ్యక్షులు పోతులపాడు నాగరాజు మాట్లాడుతూ, రాయలసీమ విద్యార్థి విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయని జగన్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించిందని విద్యాదీవెన విడుదల చేయకపోవడంతో చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకోలేక ఇబ్బందులు పడుతున్నారని, కళాశాలలకు వెళ్ళలేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే విద్యా దీవెన విడుదల చేయాలని అలాగే సాంఘిక సంక్షేమ ఎస్సీ ఎస్టీ బీసీ వస్తి గహాల్లో విద్యార్థులకు మెస్ కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలని మూడు నాలుగు ఐదు తరగతుల విలీన ప్రక్రియను నిలుపుదల చేయాలని ,జీవో నంబర్ 77 రద్దు చేయాలని కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు దోపిడీని అరికట్టాలని, 9605 ఏకోపాధ్య పాఠశాలలో మెగా డిఎస్సి నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించి, విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు మంజూరు చేయాలని డిగ్రీ విధానంలో మేజర్ ,మైనర్ సబ్జెక్టు విధానాన్ని విరమించుకోవాలని ప్రభుత్వ విశ్వవిద్యాలయం ఖాళీ ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలనిఅరికట్టాలని తదితర డిమాండ్స్ సాధనకై జరుగుతున్న బందును జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియో జకవర్గ నాయకులు రామాంజినీ, బోయ స్వామి మహేష్, భీమశేఖర్, మొదలైన వారు పాల్గొన్నారు.

## అమానుష ఘటనకు పాల్పడిన నిందితులను ఉరి తీయాలి



పత్తికొండ, జూలై 24, మనం న్యూస్ : మణి పూర్ లో స్త్రీలపై అమానుస ఘటనకు పా ల్పడిన నిందితులను బహిరంగంగా ఉరి తీయాలని ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు సోమవారం ఏ ఐ వై ఎఫ్ తాలూకా సమితి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూని యర్ కళాశాల నుండి నాలుగు స్తంభాల కూడలి వరకు మోడీ డౌన్ డౌన్ మణిపూర్ సీఎం రాజీనామా చేయాలని స్త్రీలపై అను మానుష ఘటనకు పాల్పడిన నిందితులను బహిరంగంగా ఉరితీయాలని నినాదాలు చే స్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది అఖిల భారత యువజన సమైక్య తాలూకా కార్య దర్శి హనుమేష్ ,పెద్దయ్యలు మాట్లాడుతూ కేంద్రంలో ఉ న్న నరేంద్ర మోడీ అమిత్‌షా లు మణిపూర్ లో స్త్రీలపై జరిగిన ఘటన గురించి ఇంతవరకు స్పందించకపోవడం ఎంత వరకు సమంజస మని వారు మండి పడ్డారు ఇప్పటికైనా భారతదేశ ప్రధాని న రేంద్ర మోడీ,భారతదేశం రెశాఖ మంత్రి అమిత్ షా స్పందించి నిందితులపై చట్టపర మైన చర్యలు తీసుకొని నిందితులను బహిరంగంగా ఉరి తీయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి విజయ్ తుగ్గలి మండల కార్యదర్శి వినోద్, మహేంద్ర, సుల్తాన్, రవి, విద్యార్థిని, విద్యార్థులు, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## 25న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు, బంద్‌కు సహకరించండి

- టిఎన్ఎస్ఎఫ్

కర్నూలు సిటీ, జూలై 24, (మనం న్యూస్): వైసీపీ ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జూలై 25న విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చిన టిఎన్ఎస్ఎఫ్, కర్నూలు పార్లమెంట్ జనరల్ సెక్రటరీ బొగ్గుల ప్రవీణ్, ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజుల పెంపుదలపై చర్యలు తీసుకోవాలి. కార్పొరేట్ విద్యాసంస్థలలో ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులు మాత్రమే వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ అనుమతి లేని ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి. విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు తక్షణమే విడుదల చేయాలి. బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని పునరుద్ధరించాలి. సంక్షేమ హాస్టల్స్ ను ఆధునికరించి మెరుగైన వసతి సౌకర్యాలను కల్పించాలి. అమ్మ ఒడి పథకం అందరు విద్యార్థులకు వర్తింపజేయాలి. హాస్టల్ విద్యార్థుల కాస్మోటిక్ చార్జీలను పెంచాలి. డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ , పి హెచ్ డి విద్యార్థుల స్కాలర్ షిప్ మెస్ ఫీజులను పెరిగిన ధరలకు అనుగుణంగా తక్షణమే పెంచాలి. అద్దె భవనాల్లో నడుపుతున్న సంక్షేమ హాస్టల్స్ కు సొంత భవనాలు సమకూర్చాలి. ఎటువంటి అనుమతులు లేకుండా టెల్ మేనేజ్మెంట్ కోర్సులను, కాలేజీలను నడుపుతూ విద్యార్థుల నుండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పేద విద్యార్థులు చదువుకునే ఎయిడెడ్ విద్యాసంస్థలకు ప్రభుత్వ సాయాన్ని కొనసాగించాలి. జీవో నెంబర్ 77ను రద్దు చేసి చదువుకునే ప్రతి విద్యార్థికి ఫీజు రియంబర్స్మెంట్ సౌకర్యాన్ని కల్పించాలి. మెగా డీఎస్సీని ప్రకటించాలి. జూనియర్ లెక్చరర్స్ డిగ్రీ లెక్చరర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాలను తక్షణమే చేపట్టాలి. ఈనెల,25న విద్యాసంస్థలు,ఇంటర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ప్రతి ఒక్కరు బందుకు సహకరించాలని తెలిపారు. 25న రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థలు, బంద్ : టిఎన్ఎస్ఎఫ్ వైసీపీ ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జూలై 25న విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చిన టిఎన్ఎస్ఎఫ్ ,కర్నూలు పార్లమెంట్ జనరల్ సెక్రటరీ బొగ్గుల ప్రవీణ్, సోమవారం ప్రకటనలో తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల పెంపుదలపై చర్యలు తీసుకోవాలి. కార్పొరేట్ విద్యాసంస్థలలో ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులు మాత్రమే వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ అనుమతి లేని ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి. విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు తక్షణమే విడుదల చేయాలి. బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని పునరుద్ధరించాలి. సంక్షేమ హాస్టల్స్ ను ఆధునికరించి మెరుగైన వసతి సౌకర్యాలను కల్పించాలి. అమ్మ ఒడి పథకం అందరు విద్యార్థులకు వర్తింపజేయాలి. హాస్టల్ విద్యార్థుల కాస్మోటిక్ చార్జీలను పెంచాలి. డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ , పిహెచ్‌డి విద్యార్థుల స్కాలర్ షిప్ మరియు మెస్ ఫీజులను పెరిగిన ధరలకు అనుగుణంగా తక్షణమే పెంచాలి. అద్దె భవనాల్లో నడుపుతున్న సంక్షేమ హాస్టల్స్ కు సొంత భవనాలు సమకూర్చాలి. ఎటువంటి అనుమతులు లేకుండా టెల్ మేనేజ్మెంట్ కోర్సులను, కాలేజీలను నడుపుతూ విద్యార్థుల నుండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న టిచర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పేద విద్యార్థులు చదువుకునే ఎయిడెడ్ విద్యాసంస్థలకు ప్రభుత్వ సాయాన్ని కొనసాగించాలి. జీవో నెంబర్ 77ను రద్దు చేసి చదువుకునే ప్రతి విద్యార్థికి ఫీజు రియంబర్స్మెంట్ సౌకర్యాన్ని కల్పించాలి. మెగా డీఎస్సీ ని ప్రకటించాలి. జూనియర్ లెక్చరర్స్ డిగ్రీ లెక్చరర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాలను తక్షణమే చేపట్టాలి. ఈనెల, 25న విద్యాసంస్థలు, ఇంటర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ప్రతి ఒక్కరు బందుకు సహకరించాలని తెలిపారు.

## మహిళలను వివస్త్రలను చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

ఎమ్మిగనూరు, జులై 24, మనం న్యూస్ : మణిపూర్ లో ఇద్దరు గిరిజన మహిళలను వివస్త్రాలను చేసి ఊరేగించడాన్ని ఖండిస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్ నందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. మణిపూర్ మారణ మోన్ని ఆపాలని కేంద్ర ప్రభుత్వం మౌనం విడాలని, మహిళలపై అమానుషకాండ కు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేయడం జరిగిందని ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజీవ్ ఏఐఎస్ఎఫ్ తాలూకా కార్యదర్శి సమీవుల్లా తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మణిపూర్ లో ఇద్దరు గిరిజన మహిళలను వివస్త్రాలను చేసి ఊరేగించిన ఘటనతో దేశం యావత్తు రగిలిపోయిందని పైగా వారిలో ఒక మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడడం చాలా సిగ్గుచేటు అని ఆమెను కాపాడేందుకు వెళ్ళిన ఆమె కుటుంబ సభ్యులు ఇద్దరినీ హత్య చేయడం జరిగిందని వారు తెలిపారు. సంఘటన జరిగిన రెండు వారల్లోపే బాధిత కుటుంబాలు అత్యంత ధైర్య సాహసాలతో ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటికీ పోలీసులు ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అంటే ఈ ఘాతకానికి పాల్పడిన నేరస్తులకు రక్షణ కల్పించడానికి మణిపూర్ లోని బిజెపి ప్రభుత్వం ప్రత్యక్షంగా సహాయపడుతుందని వారు తెలిపారు. ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం బిజెపి అగ్రనాయకత్వం సమర్థిస్తూ వస్తుందని నెలల తరబడి మౌనం పాటిస్తూ వచ్చిన ప్రధానని చిట్టచివరకు చేసిన ప్రకటన జరిగిన సంఘటనను మణిపూర్లో సుదీర్ఘంగా చెలరేగుతున్న హింసకాండను పైగా



ముఖ్యమంత్రి పక్షపాత పాత్రను చాలా చిన్నది చేసేలా ఉందని, డబుల్ ఇంజన్ ప్రభుత్వం జవాబుదారితనం అనే సూత్రాన్ని తుదికంటా సమాధి చేసిందని వారు తెలిపారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి మణిపూర్ లో తిరుగుతున్న హింసకాండను 160 మందికి పైగా మరణించడం జరిగిన ఆ హింసకాండము అదుపు చేయలేని మణిపూర్ ముఖ్యమంత్రి తక్షణం బర్త్ రాఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని మణిపూరు శాంతిని నెలకొల్పాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఖాదర్ యువతులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైసీపీలో సగం మంది కొత్త ముఖాలకు పార్టీ టికెట్లు

- పార్లమెంట్ స్థానాల్లోనూ మార్పులు

కర్నూల్, జూలై 24, మనం బ్యూరో : ఉమ్మడి కర్నూలు జిల్లాలో సుమారు సగం మందికి వచ్చే ఎన్నికల్లో కొత్త అభ్యర్థులకు పార్టీ టికెట్లు లభించే అవకాశాలున్నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది . జిల్లాలోని రెండు పార్లమెంటు స్థానాల్లోనూ పార్టీ అభ్యర్థులను మార్చే అవకాశాలున్నట్లు ప్రచారం జోరందుకుంది. 2014 , 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ సీట్ల కేటాయింపును పరిశీలిస్తే సగం మంది కొత్తవారికి ,సగం మంది పాతవారికి పార్టీకేట్లు కేటాయించారు.2024 ఎన్నికల్లో కూడా ఇదే విధానం కొనసాగించే అవకాశాలున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. 2014 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఏడు మంది కొత్త అభ్యర్థులకు పార్టీ టికెట్లు కేటాయించారు. నందికొట్కూరు నుంచి ఐజయ్య, కర్నూల్ నుండి ఎస్వీ మోహన్ రెడ్డి ,ఆళ్లగడ్డ నుండి అఖిల ప్రియ, కోడుమూరు నుండి మనీ గాంధీ, శ్రీశైలం నుండి బుడ్డా రాజశేఖర్ రెడ్డి, డోన్ అసెంబ్లీ నుండి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ,ఆలూరు నుండి గుమ్మనూరు జయరాం వైసీపీ అభ్యర్థులుగా మొదటిసారి పోటీ చేసి గెలుపొందారు. అలాగే 2019 ఎన్నికల్లోను ఇదే విధానాన్ని అనుసరించారు. సగం మందికి పాతవారికి, సగం మందికి కొత్తవారికి పార్టీ టికెట్లు కేటాయించడం ద్వారా వివిధ సామాజిక వర్గాలకు శాసనసభల్లో ప్రవేశం కల్పించేందుకు అవకాశం లభిస్తుందని వైసీపీ అధిష్టాన వర్గం భావిస్తోంది.2019 ఎన్నికల్లో ఉమ్మడి కర్నూలు జిల్లాలోని మొత్తం 14 అసెంబ్లీ నియోజక వర్గాలకు గాను సగం నియోజక వర్గాలలో బి కోడుమూరు, కర్నూలు ,పత్తికొండ ,నందికొట్కూరు, నంద్యాల, ఆళ్లగడ్డ, శ్రీశైలం సెంబ్లీ నియోజకవర్గాలకు కొత్తగా అభ్యరు లను రంగంలోకి దింపారు.ఈ అభ్యర్థులు మొదటిసారి ఎన్నికల బరిలో దిగినప్పటికీ టిడిపి అభ్యర్థులపై విజయం సాధించారు .కర్నూలు అసెంబ్లీ నుంచి హాఫీజ్ ఖాన్, కోడుమూరు అసెంబ్లీ నుంచి డాక్టర్ సుధాకర్ ,పత్తికొండ అసెంబ్లీ నుంచి కే శ్రీదేవి, నంద్యాల అసెంబ్లీ నుంచి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఆళ్లగడ్డ అసెంబ్లీ నుంచి గంగుల బిజేంద్ర నాథ్ రెడ్డి ,శ్రీశైలం నుంచి శిల్పా చక్రపాణి రెడ్డి, నందికొట్కూరు నుండి ఆర్థర్ వైసీపీ నుంచి మొదటిసారి పోటీ చేసి గెలుపొందారు.వీరితోపాటు 2014 ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు కూడా రెండవసారి గెలుపొందారు. ఆదోని అసెంబ్లీ నుంచి వై సాయి ప్రసాద్ రెడ్డి, మంత్రాలయం అసెంబ్లీ నుంచి వై బాలనాగిరెడ్డి ,ఆలూరు అసెంబ్లీ నుంచి గుమ్మనూరు జయరాం, డోన్ అసెంబ్లీ నుంచి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ఎమ్మిగనూరు అసెంబ్లీ నుంచి చెన్న కేశవరెడ్డి వైసీపీలో రెండవసారి గెలుపొందారు .బనగానపల్లె నుండి కాటసాని రామిరెడ్డి ,పాణ్యం అసెంబ్లీ నుంచి కాటసాని రాంభూపాల్ రెడ్డి 2014 ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ, 2019 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులుగా పోటీ చేసి, టిడిపి అభ్యర్థులపై గెలుపొందారు .ఇదే విధానాన్ని 2024 ఎన్నికల్లో కూడా అనుసరించే అవకాశాలున్నట్లు వైసీపీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ లెక్కన ఉమ్మడి కర్నూలు జిల్లాలో మొత్తం 14 మందిలో సుమారు సగం మందికి కొత్త అభ్యర్థులకు వైసిపి టికెట్ కేటాయించే అవకాశాలున్నట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి .అందుకు ప్రధానంగా ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు, ఇతర కార్యక్రమాలను, అవినీతి, ఆరోపణలు ఆధారంగా చేసుకుని ప్రస్తుతం ఉన్న శాసన సభ్యులకు కొంతమందికి మాత్రమే పార్టీ టికెట్లు కేటాయించి, పర్ఫార్మెన్స్ సరిగా లేని వారి స్థానంలో మరి కొంతమందికి కొత్త ముఖాలకు పార్టీ టికెట్లు కేటాయించనున్నట్లు తెలుస్తోంది . అలాగే ఉమ్మడి జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాలకు కూడా 2014 ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులను మార్చి ,కొత్త వారికి 2029 లో అవకాశం కల్పించారు.2014 ఎన్నికల్లో కర్నూలు పార్లమెంటు స్థానము నుండి బుట్ట రేణుక, నంద్యాల పార్లమెంట్ నుండి ఎస్పీవై రెడ్డి వైసీపీ అభ్యర్థులుగా పోటీ చేసి గెలుపొందారు. 2019 ఎన్నికల్లో వీరిద్దరి స్థానంలో కొత్తగా మరో ఇద్దరికి అవకాశం కల్పించారు.కర్నూలు పార్లమెంట్ నుంచి డాక్టర్ సంజీవ్ కుమార్, నంద్యాల పార్లమెంటు నుంచి పోచ బ్రహ్మానంద రెడ్డి వైసీపీ అభ్యర్థులుగా పోటీ చేసి గెలుపొందారు. అలాగే వచ్చే ఎన్నికల్లో కూడా ఈ రెండు స్థానాల్లో అభ్యర్థులను మారుస్తారని ప్రచారం జోరుగా సాగు తోంది. వచ్చే ఎన్నికల్లో ఈ విధానాన్ని అనుసరిస్తే తమలో ఎవరికి పార్టీ టికెట్ పోతుందోనని పలువురు శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యు లు డోలాయమానంలో పడ్డారు. అయినప్పటికీ తమ అదృష్టాన్ని పరీక్షిం చుకునే విధంగా ఎవరికి వారు తమ నియోజకవర్గాలలో ముమ్మరంగా గడపగడపకు, ఇతర కార్యక్రమాలలో పాల్గొంటున్నారు.అంతేగాక వచ్చే ఎన్నికల్లో తమకే పార్టీ టికెట్ దక్కుతుందని ధీమా వ్యక్తం చేయడం విశేషం. అయితే ఈసారి ఎవరి స్థానాలు మారనున్నాయో వేచి చూడాల్సి ఉంది.

## బస్సు-కారు ఢీ, ఇద్దరికి గాయాలు



మహానంది, జూలై 24, మనం న్యూస్ : నల్లమల అటవీ ప్రాంతంలో ని సర్వ నారసింహ స్వామి ఆలయ సమీపంలో బస్సు కారు ఢీ కొన్న ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. గిద్దలూరు వైపు నుంచి ఆర్టీసీ బస్సు నంద్యాలకు వస్తుండగా అనంతపురం జిల్లా నుండి గిద్దలూరు వైపు కారు వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. గాయపడిన వారిని రోడ్ సేఫ్టీ పోలీసులు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## దేవనకొండ మండలంలో భవిష్యత్‌కి గ్యారెంటీ కార్యక్రమం

- కోట్ల సుజాతమ్మ ఆలూరు ఇంఛార్జి




దేవనకొండ, జూలై 24, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,సమైక్యాంధ్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం భవిష్యత్తుకు గ్యారెంటీ అని, మినీమేనిఫెస్టో ను ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందే.ఇందులో భాగంగా దేవనకొండ పట్టణంలో స్వర్గీయ శ్రీనందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం గద్దెరాళ్ల శ్రీశక్తి మారెమ్మ అమ్మవారిని దర్శించుకుని అక్కడ టిడిపి మహాశక్తి వాహనాన్ని జెండావూపి ప్రారంభిం చారు. ఈకార్యక్రమంలో దేవనకొండ మండల కన్వీనర్ తో పాటు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అలాగే ఆలూరు తాలూకా వివిధ మండలాల టిడిపి నాయకులు, రైతుసంఘం నాయకులు, వివిధ దొలలో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు మరియు యూత్ లీడర్స్, టిఎన్‌టియుసి, ఐటిడిపి, యూత్, నందమూరి ఫ్యాన్స్ కోట్ల అభిమానులు అలాగే టిడిపి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు భారీఎత్తున పాల్గొనడం జరిగింది.

## మహిళా అభివృద్ధి సంక్షేమం టీడీపీతోనే సాధ్యం



జూపాడు బంగ్లా, జూలై 24, (మనం న్యూస్) : మహిళా అభివద్ధి సంక్షేమం తెనేపాతోనే సాధ్యమని తెదేపా నాయకులు రమణారెడ్డి, రామ్మోహహన్ రెడ్డి లు అన్నారు. మంగళవారం తర్తురు గ్రామంలో మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి వారు తెదేపా అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు రూ. 3 వేల భతి 20 లక్షల ఉద్యోగాలు, రైతులకు సాగుకోసం రూ.20వేలు మహిళలకు సంవత్సరానికి 3. ఉచిత సిలిండర్లు ఉచిత ఆర్టీసీ ప్రయాణం వంటి పథకాలతో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా రవిశంకర్ అవధాని



మహానంది, జూలై 24, మనం న్యూస్ : మహానంది దేవస్థానం ఉద్యోగుల సంగం నూతన అధ్యక్షులుగా వేదపండితులు రవి శంకర్ అవదానిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం ఉద్యోగుల సంగం సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఆలయ వేదపండితులు రవిశంకర్ అవదానిని అధ్యక్షులుగా ఉద్యోగులు ఎన్నుకున్నారు. అలాగే గౌరవాధ్యక్షులుగా ఉప ప్రదానార్చకులుగా వనిపెంట జనార్దన్ శర్మ, ఉపాధ్యక్షులుగా సూపరెంట్ ఓ వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున, జాయింట్ సెక్రటరీ గా ముఖ్య అర్చకులు రాజ మాణిక్యం శర్మ, ట్రెజరర్ గా జూనియర్ అసిస్టెంట్ నగభూషనం, కార్యవర్గసభ్యులుగా రిటైర్డ్ ఉద్యోగి స్వామిరెడ్డి, భజంత్రీ నాగరాజు, రికార్డ్ అసిస్టెంట్ సి హెచ్ లక్ష్మయ్య, ముఖ్య అర్చ కులు రాఘవేంద్ర శర్మ, అటెండర్ వీరయ్య ఆచారిలను ఎన్నుకున్నారు.

## బేబీ మ్యాక్స్‌వెల్‌కు ఆశీర్వాదం..
## వినీ మ్యాక్స్‌వెల్ శ్రీమంతం ఫొటోలు వైరల్

ఆస్ట్రేలియా స్టార్ ఆల్రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ వారసుడు రాబోతున్నాడు. అతడి భార్య వినీ మ్యాక్స్వెల్‌కు ఈమధ్యే ఏడు నెలల నిండాయి. దాంతో, వలైకప్పు అంటే.. దక్షిణ భారత దేశంలో నిర్వహించే సాంప్రదాయ వేడుక శ్రీమంతం ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. వాటికి 'ఆమె బేబీ మ్యాక్స్‌వెల్‌కు మా సంప్రదాయ పద్ధతిలో ఆశీర్వాదం' అని క్యాప్షన్ రాసింది. ప్రస్తుతం ఆ ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. వినీ సెప్టెంబర్‌లో బిడ్డకు జన్మనివ్వనుంది.ఆసీస్ స్టార్ మ్యాక్స్‌వెల్ , భారత సంతతికి చెందిన వినీ రామన్ నిరుడు మార్చిలో పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. మార్చి 18న మొదటగా క్రిస్టియన్ సంప్రదాయం ప్రకారం చర్చిలో వీళ్ల వివాహం జరిగింది. వారం తర్వాత తమిళ ఆచారం ప్రకారం మార్చి 27న పెళ్లి చేసుకున్నారు. వినీ రామన్ మెల్‌బోర్న్‌లోనే పుట్టి పెరిగింది. అక్కడే ఫార్మసిస్ట్‌గా పని చేసేది. సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆమెకు ట్రావెలింగ్‌తో పాటు స్విమ్మింగ్, స్టేడియంలో మ్యాచ్లు చూడడమంటే మహా ఇష్టం. ఆన్‌లైన్ పాపులారిటితో ఆమెకు మ్యాక్స్‌వెల్‌తో పరిచయం ఏర్పడింది. వీళ్లిద్దరూ జంటగా 2019లో ఆస్ట్రేలియా క్రికెట్ అవార్డుల వేడుకకు హాజరయ్యారు. అప్పుడే వీళ్ల ప్రేమ వ్యవహారం ప్రపంచం మొత్తానికి తెలిసింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో మ్యాక్స్‌వెల్ ప్రస్తుతం రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. పదహారో సీజన్లో అతను విధ్వంసక ఇన్నింగ్స్‌తో ఫ్యాన్సును అలరించాడు. 11 మ్యాచుల్లో 186.44 స్ట్రైక్ రేటుతో 330 రన్స్ కొట్టాడు. వీటిలో 4 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే. మ్యాక్స్‌వెల్ తోపాటు విరాట్ కోహ్లీ, కెప్టెన్ ఫాఫ్ డూప్లెసిస్ మాత్రమే ఆడడంతో ఆర్సీబీ ఈసారి కూడా ప్లే ఆఫ్స్ చేరలేకపోయింది. చివరి లీగ్ మ్యాచ్లో డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటాన్స్ చేతిలో ఓడిపోయి ఇంటిదారి పట్టింది.



## వరల్డ్ కప్ హీరో ఎంబాపేకు బంపర్ ఆఫర్..

### 2వేల కోట్లు ఇస్తామంటున్న సాదీ క్లబ్..!

ఫ్రాన్స్ వరల్డ్ కప్ హీరో కైలియన్ ఎంబాపేకు బంపర్ ఆఫర్ వచ్చింది. సాదీ అరేబియాకు చెందిన అల్ హిలాల్ క్లబ్ అతడికి రికార్డు స్థాయిలో డబ్బులు ఇస్తామని ప్రకటించింది. తమ క్లబ్తో కాంట్రాక్టు కుదుర్చుకుంటే 332 మిలియన్ డాలర్లు (భారతీయ కరెన్సీలో రూ. 2వేల కోట్లు) ఇచ్చేందుకు సిద్ధమని తెలిపింది. అంత ధరనా? అని నోరెళ్లబెడుతున్నారా..! ఫ్రాన్స్ యువ సంచలనం ప్రపంచంలోని అత్యంత ఖరీదైన ఆటగాడు. అవును.. ఎంబాపే ప్రస్తుత మార్కెట్ ధర ఎంతో తెలుసా..? 94.8 మిలియన్ యూరో(దాదాపు రూ.800 కోట్లు )ల నుంచి 157.9 మిలియన్ యూరో(దాదాపు రూ. 1000 కోట్లు)లు. మరి, అంత రేంజ్ ఉన్న అతడికి సాదీ క్లబ్ రెండు వేల కోట్లు ఆఫర్ చేయడం సమంజసమే అనిపిస్తోంది. ఒకవేళ ఎంబాపే ఈ డీల్‌కు అంగీకరిస్తే అత్యంత ఎక్కువ ధర పలికిన ఫుట్‌బాలర్‌గా చరిత్ర సృష్టిస్తాడు. ఎంబాపే ప్రస్తుతం పారిస్ సెయింట్ జర్మనీ క్లబ్‌కు ఆడుతున్నాడు. త్వరలోనే అతడి కాంట్రాక్టు ముగియనుంది. దాంతో, వచ్చే సీజన్‌లో క్లబ్‌ను వీడుతున్నట్టు ఇప్పటికే అతను యాజమాన్యానికి చెప్పేశాడు. అందుకని ఈ స్టార్ ఆటగాడిని సొంతం చేసుకునేందుకు పలు క్లబ్స్ పోటీ పడుతు న్నాయి. అయితే.. అల్ హిలాల్ క్లబ్ రేసులో అందరికంటే ముందు ఉన్నట్టు తెలుస్తోంది. ఫ్రాన్స్ జట్టు 2018లో వరల్ కప్ గెలవడంలో ఎంబాపే కీలక పాత్ర పోషించాడు. నిరుడు ఖతర్‌లో జరిగిన వరల్ కప్‌లోనూ అతను జట్టుకు ట్రోఫీ అందించినంత పని చేశాడు. అర్జెంటీనాతో హోరా హోరీ పోరులో ఎంబాపే హ్యాట్రిక్ గోల్స్ కొట్టాడు. దాంతో, రెండు సార్లు స్కోర్లు సమం అయ్యాయి.







## క్లీన్‌స్వీప్‌పై కన్నేసిన భారత్..
## వరుణుడు అడ్డు తొలగేనా..?

తొలి టెస్టులో వెస్టిండీస్‌ను చిత్తు చేసిన భారత్ రెండో టెస్టులోనూ విజయంపై కన్నేసింది. టెస్టు చాంపియన్షిప్ 2023-25 సీజన్లో తొలి సిరీస్ను క్లీన్స్వీప్ చేయాలనే పట్టుదలతో ఉంది. కానీ, ఐదో రోజు కూడా వాన ముప్పు ఉందని సమాచారం. దాంతో, ఈ టెస్టులో టీమిండియా గెలుస్తుందా? లేదంటే డ్రాగా ముగుస్తుందా? అనేది ఆసక్తికరంగా మారింది. ఐదో రోజు వరుణుడు అడ్డు తగలకుంటే విండీస్ను వైట్వాష్ చేయడం ఖాయ ం.అవును.. రెండో టెస్టులో టీమిండియా పటిష్ట స్థితిలో ఉంది. ఆతిథ్య జట్టు ఈ మ్యాచ్ కాపా డుకోవాలంటే 289 పరుగులు చేయాలి. చేతిలో 8 వికెట్లు ఉన్నాయంతే. అయితే.. తొలి ఇన్నింగ్స్లో ఐదు వికెట్లు తీసిన సిరాజ్, ఇప్పటికే రెండు వికెట్లు పడగొట్టిన అశ్విన్ దెబ్బకు విండీస్ బ్యాటర్లు ఎంత సేపు క్రీజులో నిలుస్తారో చూడాలి. ఈ మ్యాచ్లో విండీస్ జట్టు తంగనరైన్ చందర్పాల్(24 నాటౌట్), జర్మైన్ బ్లాక్వుడ్(20 నాటౌట్)పైనే భారీ ఆశలు పెట్టుకుంది. వీళ్లను తొందరగా ఔట్ చేయడంపైనే భారత విజయం ఆధారపడి ఉంది.పోర్ట్ ఆఫ్ స్పెయిన్లోని క్వీన్స్ పార్క్ ఓవల్‌లో జరుగుతున్న రెండో టెస్టులో భారత జట్టు అదరగొట్టింది. మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ(121) సెంచరీ, బాదడంతో తొలి ఇన్నింగ్స్లో 438 రన్స్ కొట్టింది. ఆ తర్వాత కరీబియన్లను 255కే కట్టడి చేసింది.

## దూషించడం కాదు.. ఆటలో మెరుగవ్వండి..

### పాక్ 'ఏ' జట్టుకు బాబర్ చురకలు

పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజాం ఎమర్జింగ్ ఆసియా కప్ చాంపియన్గా నిలిచిన 'ఏ' జట్టుకు చురకలు అంటించాడు. భారత 'ఏ' జట్టుతో జరిగిన ఫైనల్ మ్యాచ్లో పాక్ ఏ జట్టు ఆటగాళ్ల ప్రవర్తనను బాబార్ తప్పుపట్టాడు. మైదానంలో ఇతరులను దూషించడం కంటే ఆటను మెరుగుపర్చుకోవాలని హితబోధ చేశాడు. ప్రస్తుతం శ్రీలంక పర్యటనలో ఉన్న బాబర్ బృందం ఫైనల్ మ్యాచ్ను వీక్షించింది.మ్యాచ్ అనంతరం విజేతలతో బాబర్ అండ్ కో మాట్లాడారు.



'ఇలాంటి విజయాలతో పొంగిపోకండి. ఇది ఆరంభం మాత్రమే. మైదానంలో ప్రత్యర్థులతో ఎలా ప్రవర్తిస్తున్నారో ఓసారి గమనించుకోండి' అని పాక్ ఏ జట్టును బాబర్ సుతిమెత్తగా హెచ్చరించాడు.

మనం సినిమా
manamcinema

## ఖుషి టైటిల్ సాంగ్ టైం ఫిక్స్

టాలీవుడ్ యాక్టర్ విజయ్ దేవర కొండ నటిస్తున్న తాజా చిత్రం ఖుషి . నిన్ను కోరి, మజిలీ లాంటి సక్సెస్‌ఫుల్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన శివనిర్వాణ దర్శకత్వం వహిస్తున్నాడు. సమంత ఫీమేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఇప్పటికే ఖుషి నుంచి విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్లతోపాటు ఫస్ట్ సింగిల్ నా రోజా నువ్వే, ఆరాధ్య పాటలకు సూపర్ రెస్పాన్స్ వస్తోంది. నా రోజా నువ్వే మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ ట్రెండింగ్ సాంగ్స్ జాబితాలో టాప్‌లో నిలుస్తోంది. కాగా మేకర్స్ ఈ మూవీ నుంచి థర్డ్ సింగిల్ అప్డేట్ అందించారు. ఖుషి టైటిల్ సాంగ్‌ను జులై 28న లాంఛ్ చేస్తున్నట్టు తెలియ జేశారు. బ్లూ డ్రెస్‌లో ఛిల్ అవుట్ మూడ్‌లో ఉన్న విజయ్ దేవరకొండ లుక్ ఇప్పుడు నెట్టింట హల్ చల్ చేస్తోంది. మ్యూజిక్ డైరెక్టర్ హేశమ్ అబ్దుల్ వహబ్ టీం ఇప్పటికే ఖుషి నువ్ కనబడితే.. ఖుషి నీ మాట వినబడితే.. అంటూ సాగే ట్యూన్‌తో అదిరిపోయే మ్యూజికల్ అప్‌డేట్ అందించాడు. ఈ ట్యూన్‌ను ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు మ్యూజిక్ లవర్స్. ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేయనున్నారు. ఖుషి చిత్రాన్ని సెప్టెంబర్ 1న సినిమా విడుదల చేస్తున్నట్టు తెలియజేస్తూ లాంఛ్ చేసిన స్పెషల్ పోస్టర్ అందరినీ ఇంప్రెస్ చేస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో ఈ చిత్రంలో సచిన్ ఖడేకర్, మురళీ శర్మ, లక్ష్మి, అలీ, రోహిణి, వెన్నెల కిశోర్, రాహుల్ రామకృష్ణ, శ్రీకాంత్ అయ్యంగార్, కన్నడ యాక్టర్ జయరాం, శరణ్య ప్రదీప్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.




## స్టన్నింగ్ లుక్స్‌లో హాట్ బ్యూటీ

హాట్ బ్యూటీ డింపుల్ హయాతి సెగలు పుట్టిస్తోంది. నిత్యం హాట్ హాట్ ఫోటో షూట్స్ తో అదరగొడుతోంది. ప్రతి ఫోటో షూట్ లో అందాలతో విందు చేస్తూ.. కుర్రాళ్లను కుదురుగా ఉండనివ్వడం లేదు డింపుల్. తన అందంతో నెటిజన్లను ఊపిరిమెసలనివ్వడంలేదు. అసలు డింపుల్ హయాతి అంటేనే ట్రెండింగ్ భామ. దానికి తోడు ఇలా సెగలు పొగలు పుట్టిస్తూ.. కుర్రాళ్ల చేత కేకలు పెట్టిస్తే.. ఇంక ఏమైనా ఉందా ?. ఇన్స్టాగ్రామ్ బ్లాస్ట్ అయిపోదు. ప్రస్తుతం అదే జరుగుతుంది. డింపుల్ హయాతి తన టాప్ అందాలన్నీ బయట పడేలా అద్భుతం చేసింది. ముఖ్యంగా చాలా చాలని డ్రెస్ లో సెగలు పుట్టించేలా సొగసులతో మగ మనసులను మాయ చేసింది. ఒక్క మాటలో డింపుల్ హయాతి అందాల మత్తు మందు జల్లింది. సోషల్ మీడియా జనాలకు నిద్రలేకుండా చేసింది. అందాల ఆరబోతలో ఏ మాత్రం తగ్గేది లేదంటుంది. ఈ మధ్య సినిమాల విషయంలోనే కాకుండా.. పర్సనల్ విషయంలోనూ డింపుల్ హయాతి వార్తల్లో నిలిచింది. మళ్లీ ఇప్పుడు తన లేటెస్ట్ బోల్ లుక్స్ తో డింపుల్ హయాతి వైరల్ అవుతుంది.



## బ్రో ఈవెంట్‌కు గెట్ రెడీ..

### మరి పవన్‌కల్యాణ్ వస్తున్నాడా..?

టాలీవుడ్ సినీ జనాలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సినిమాల్లో క్రేజీ చిత్రాల్లో ఒకటి బ్రో . సముద్రఖని దర్శకత్వంలో ఫాంటసీ కామెడీ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతోంది. పవన్ కల్యాణ్ , సాయిధరమ్ తేజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా.. ప్రియా ప్రకాశ్ వారియర్, కేతిక శర్మ ఫీమేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. బ్రో జులై 28న థియేటర్లలో గ్రాండ్‌గా సందడి చేసేందుకు ముస్తాబవుతోంది. ప్రమోషన్స్‌లో భాగంగా జులై 25న హైదరాబాద్ శిల్పకళా వేదికలో సాయంత్రం 6 గంటల నుంచి ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నారు. పవన్ కల్యాణ్, సాయిధరమ్ తేజ మేనియాను చూసేందుకు రెడీగా ఉండండి.. అంటూ మేకర్స్ ఓ లుక్ విడుదల చేశారు. అయితే పొలిటికల్ కమిట్మెంట్స్‌తో బిజీ షెడ్యూల్‌లో ఉన్నప్పటికీ డేట్స్ సర్దుబాటు చేసుకొని బ్రో షూటింగును పూర్తి చేసిన పవన్ కల్యాణ్.. మరి




ఈవెంట్‌కు వస్తున్నాడా..? అనే దానిపై డైలమాల్లో పడిపోయారు కొందరు అభిమానులు. పవన్ కల్యాణ్ ఫ్యాన్స్‌ను దృష్టిలో పెట్టుకొని ఈవెంట్‌కు వస్తాడా.. ? అనేది తెలియాలంటే మరికొన్ని గంటలు ఆగాల్సిందే. బ్రో టీజర్, ట్రైలర్ ఇప్పటికే నెట్టింట వ్యూస్ పంట పండిస్తున్నాయి. బ్రో నుంచి లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.